



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 16-2-2026 పేజీ :12



హర హర మహాదేవ....

## శంభో శంకర..

- శివనామస్మరణతో మారం రోగిన శివాలయాలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా శివరాత్రి మహోత్స వాలు
- తెల్లవారుజాము నుంచి ఆలయాల్లో క్యూ కట్టిన భక్తులు
- ప్రత్యేక భజనలు, కీర్తనలు



13




## కౌన్ బనేగా అదిలాబాద్
# బల్దియా బాస్..?

### లార్జెస్ట్ పార్టీ బిజెపికి సవాల్ గా మారిన చైర్మన్ గిరి

- మలుపు తిరుగుతున్న ఆది లాబాద్ బల్దియా రాజకీయం
- అదిలాబాద్ బల్దియా పై జెం డా ఎగుర వేసేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు
- రంగంలోకి దిగిన పెద్దలు
- స్వతంత్ర అభ్యర్థికి చైర్మన్ గిరి ఎర చూపి తమ వైపు తిప్ప కునే యత్నం
- బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒకట వుతాయా....?
- ఉత్కంఠను రేపుతున్న ఆది లాబాద్ బల్దియా చైర్మన్ గిరి

11

"అదిలాబాద్ బల్దియా రాజ కీ యం రోజుకో మలుపు తిరు గుతోంది. అదిలాబాద్ బల్ది యా పై బిజెపి జెండా ఎగుర వేసేందుకు రంగం సిద్దం చేసు కుంది. అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న ఆ పార్టీ ఇక చై ర్మన్ పీఠం పై కూర్చోడానికి సిద్ధమైంది. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థు లందరూ ప్రత్యేక శిబిరానికి తరలి వెళ్లారు. ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంక ర్ ఆధ్వర్యంలో అజ్ఞాతంగా ప్ర త్యేక శిబిరంలో ఆ పార్టీ అభ్యర్థులంతా ఉన్నారు. ఆ పా ర్టీ అనూహ్యరీతిలో ఆదిలాబాద్ లో ఘన విజయం సాధిం చింది. మొత్తం 49 వార్డులకు గాను 21 వార్డుల్లో బిజెపి విజ య ఢంకా మ్రోగించింది. అయితే బిజెపికి స్పష్టమైన మె జారిటీ రాకపోవడంతో పలువురు స్వతంత్రుల మద్దతుతో బిజెపి జెండా ఎగురవేసేందు కు సిద్ధమైంది."

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి)

# నేడే నగరపాలక సంస్థలో మహాఘట్టం!




**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** మంచిర్యాల నగరపాలక సంస్థలో నేడు కీలక రాజకీయ ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఇటీవల ఎన్నికల్లో గెలిచిన వివిధ రాజకీయ పార్టీల కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియ రాజస్వ మండల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించ బడనుంది. ఈకార్యక్రమం సాధారణ పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాదునగర రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపుగా మారింది. రాజకీయ సమీకరణాల్లో ఆకస్మిక మార్పులు ఎన్నికల ఫలితాల తర్వాత ఏర్పడిన రాజకీయ పరిస్థితులు ఊహించని మలుపు తిరిగాయి. బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కొందరు కార్పొరేటర్లు, అలాగే ఇండిపెండెంట్ కార్పొరేటర్ ,మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ పరిణామం బిఆర్ఎస్ పార్టీ కేడర్‌ను ఒక్కసారిగా షాక్‌కు గురి చేసింది. సిద్ధాంతాలా? అవకాశవాద రాజకీయాలా? ప్రజలు ఓటు వేసింది అభివృద్ధి కోసం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం. అయితే ఎన్నికల అనంతరం జరిగే ఈ రాజకీయ మార్పులు ప్రజాస్వామ్య నైతికతపై ప్రశ్నలు లేవనెత్తు తున్నాయి. పార్టీ చిహ్నంపై గెలిచి, తరువాత వేరే పార్టీలో చేరడం ఓటర్ల విశ్వాసానికి విఘాతం కాదా అనే చర్చ సామాన్య ప్రజల్లో వినిపిస్తోంది. అధికారం కోసం పోటీ ప్రజా ప్రయోజనం ఎక్కడ? మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల కోసం జరుగుతున్న రాజకీయ సమీకరణాలు అధికారం సాధనకే పరిమితమవుతున్నాయా? లేక నిజంగా నగర అభివృద్ధికి దోహదపడతాయా? మౌలిక వసతులు పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, పట్టణ ప్రణాళిక వంటి అంశాలు కొత్త పాలకవర్గం ముందు పెద్ద సవాళ్లుగా నిలిచాయి.

### బిఆర్ఎస్‌కు హెచ్చరిక గంటలు

ఈ పరిణామం బిఆర్ఎస్ పార్టీకి కేవలం స్థానిక స్థాయిలో ఎదురుదెబ్బ మాత్రమే కాదు, కేడర్ ఐక్యత మరియు నాయకత్వంపై ఆత్మపరిశీలన అవసరాన్ని సూచిస్తోంది. గెలిచిన ప్రతినిధులను నిలబెట్టుకోలేకపోవడం సంస్థాగత బలహీనతగా పరిగణించబడుతోంది. కాంగ్రెస్‌కు అవకాశమా? పరీక్షా సమయమా? కాంగ్రెస్ పార్టీకి ఇది రాజకీయంగా బలం పెరిగే అవకాశం. అయితే అధికారం చేపట్టిన తరువాత ప్రజల అంచనాలను నెరవేర్చడం ద్వారా మాత్రమే ఈ మద్దతు స్థిరపడుతుంది. లేకపోతే ఇదే రాజకీయ సమీకరణాలు భవిష్యత్తులో తిరగబడే ప్రమాదం ఉంది.

### ప్రజల ఆశలు పాలకవర్గానికి సవాల్

రాజకీయ మార్పులు ఎంత వేగంగా జరిగినా, ప్రజల ఆశలు మాత్రం మారవు. పారదర్శక పరిపాలన, అవినీతి రహిత పాలన, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉండాలి. లేదంటే "పార్టీ మార్పులుసమస్యలు మార్పు లేకుండా" అన్న విమర్శ బలపడే అవకాశం ఉంది. మొత్తానికి, నేటి ప్రమాణ స్వీకారం కేవలం అధికార మార్పిడి కాదు మంచిర్యాల నగర పాలన దిశను నిర్ణయించే కీలక ఘట్టం. రాజకీయ నాయకులు తాత్కాలిక లాభాల కంటే ప్రజా ప్రయోజనాన్ని ముందుంచ్తేనే ఈ మహాఘట్టం నగర భవిష్యత్తుకు మేలైన మలుపుగా నిలుస్తుంది.

# "శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు"

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** భక్తి తరంగాలతో నిండిన మంచిర్యాల పట్టణం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంచిర్యాల పట్టణం భక్తిరసంతో నిండిపోయింది. తెల్లవారుజామున నుంచే భక్తులు గోదావరి నది తీరానికి చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. శివనామస్మరణల మధ్య "ఓం నమః శివాయ" నినాదాలతో నది తీర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. పవిత్ర స్నానం అనంతరం భక్తులు శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో తెల్లవారుజామున నుంచే అభిషేకాలు, రుద్రాభిషేకాలు ఘనంగా జరిగాయి. పాలు, పెరుగు, తేనె, గంధం, కొబ్బరి నీటితో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి భక్తులు తమ కోరికలను సమర్పించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో నిండిపోయి శివనామ స్మరణతో మార్మోగింది. పాత మంచిర్యాలలోని రామాలయం మరియు శివాలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు వరుసలో నిలబడి స్వామివారిని దర్శించుకుని బిల్వదళాలు సమర్పించారు. మహిళలు దీపారాధనలు నిర్వహించగా, యువతులు భజనలు, కీర్తనలు చేస్తూ భక్తి భావాన్ని మరింత పెంచారు. మహాశివరాత్రి సందర్భంగా రాత్రి జాగరణ కార్యక్రమాలు కూడా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. శివపార్వతి కల్యాణం, భజన కార్యక్రమాలు, హరికథలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులకు ప్రసాద వితరణ, తాగునీటి సదుపాయాలు ఏర్పాట్లు చేసారు. పట్టణంలో ఎక్కడ చూసినా భక్తి వాతావరణం నెలకొనగా, శివనామ స్మరణతో మంచిర్యాల ఆధ్యాత్మిక కాంతితో వెలిగిపోయింది.



భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ శివుడి అనుగ్రహం కోసం ప్రార్థనలు చేశారు. కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకున్న ప్రజలు పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈమహాశివరాత్రి వేడుకలు మంచిర్యాల పట్టణంలో సామూహిక భక్తి, ఐక్యతను ప్రతిబింబించాయి. శివనామ స్మరణల మధ్య భక్తులు పరమశివుని కృపాకటాక్షం అందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.



# పెయింటర్స్ యూనియన్, రెటిన పెయింట్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి.

**లక్షెట్టిపేట ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి) :** మహా శివరాత్రి సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి గోదావరి పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు లక్సట్టిపేట పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా రేటీనా కంపెనీ ప్రతినిధి కొత్తూరు సురేంధర్ మాట్లాడుతూ.... మహా శివరాత్రి సందర్భంగా మజ్జిగ పంపిణి కార్యక్రమానికి, రెటిన పెయింట్స్ లక్సట్టిపేట డీలర్స్ మసాలా సతీష్, ఆర్ ఎస్ రాము మజ్జిగ పంపిణి చేసారన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రతి సంవత్సరం పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత కొన్ని స్సవత్సరాలనుండి మజ్జిగ పంపిణి చేయటం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ సారి మాకు అవకాశం ఇచ్చిన పెయింటర్స్ యూనియన్ వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ముందుగా తెలుసుకుని మా రెటిన పెయింట్స్ కంపెనీ తరపున కొన్ని పెరుగు బకెట్స్ ఇవ్వటం చాలా సంతోషం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో మాకు అవకాశం కల్పించిన పెయింటర్స్ యూనియన్ వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి బాబా పెయింటర్ యూనియన్ ఉప అధ్యక్షులు బడుగు రాజేష్, కల్లేపల్లి విక్రమ్, కొప్పుల నరేష్, కండ్లే బన్నీ, రాపల్లి జగన్, మహేష్, రాజశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

**జన్నారం,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శనివారం రోజున మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మందమర్రి లో నిర్వహించిన సీఎం కప్ కరాటే పోటీలలో అండర్ 16 విభాగంలో పాల్గొన్న జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని ఎండి ఆస్మా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలలో ఆడనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని స్పోర్ట్స్ ఉపాధ్యాయుడు కుమారస్వామి తో పాటు అధ్యాపకులు బాబురావు, సాయికుమార్, రవీందర్, నాగేశ్వరరావు, మోహన్, దేవేందర్, కరుణాకర్, శివరాం, శశికళ, స్వరూప లు అభినందించారు.



# మహాశివరాత్రి పర్వదినాన గోదావరి స్నానాలు ఆచరించిన భక్తులు.





**శివ నామస్మరణ తో మారుమ్రోగిన దేవాలయాలు.**

**జన్నారం,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** మహా శివరాత్రి పర్వదినాన మండలంలోని కలమడుగు,ధర్మారం,బాదంపెల్లి,చింత గూడ,తి మ్మాపూర్, రాంపూర్ గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మండల కేంద్రంతోపాటు మండ లంలోని పలు దేవాలయాలు శివనామస్మరణతో మారుమ్రో గాయి. ఆయా గ్రామాల సర్పంచ్ లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు. గోదావరి స్నానాలకు వచ్చే భక్తులకు ప్రమాదాలు జరగకుండా ఎస్.ఐ గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.గోదావరి సమీపంలో స్వచ్ఛంద సంస్థలు భక్తులకు పండ్లు,త్రాగు నీరు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మి సహిత ఆంజనేయ స్వామి దేవాలయం లో మరియు పైడిపెల్లి హనుమాన్ దేవాలయంలో వేద పండితులు గుండి నరహరి శర్మ,గుండి సత్తయ్య శర్మ,గుండి గణేష్ శర్మలచే మహా రుద్రాభిషేకం, శివ పార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివ నామస్మరణ తో దేవాలయాలు మారుమ్రోగాయి.

# గోదావరి తీరంలో భక్తుల పుణ్యస్నానాలు..





**దండేపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గూడెం, ద్వారక గోదావరి ప్రాంతం భక్తులతో పోటెత్తింది. శనివారం తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు తరలివచ్చి ఆధ్యాత్మిక ఉత్సాహంతో శివయ్యను కొలిచారు. శివరాత్రి పర్వదినాన గోదావరి నదిలో స్నానం చేయడం అత్యంత పుణ్యఫలమని భావించే భక్తులు, పవిత్ర నదిలో భారీగా పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీతో నది తీరం జనసముద్రాన్ని తలపించింది.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు**

నదీ స్నానాల అనంతరం భక్తులు స్థానిక గూడెం సత్యనారాయణస్వామి ఆలయం, గోదావరి నది తీరంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం, మహా లింగేశ్వర స్వామి ఆలయం, కన్నెపల్లి సదానందం హరి దేవాలయం, ద్వారకా శివాలయం, నర్సాపూర్ శివాలయాలకు చేరుకుని మహాదేవుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు శివలింగానికి పాలు, పంచామృతాలు, బిల్వపత్రాలతో భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణాలన్నీ "ఓం నమః శివాయ" అనే పంచాక్షరీ మంత్రంతో మారుమోగిపోయాయి.

**జాతరలో సందడి.. పూజా సామాగ్రి కొనుగోలు**

ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన జాతరలో భక్తుల సందడి నెలకొంది. స్వామివారికి సమర్పించడానికి భక్తులు కంద చక్కెర (కందగట్ట), మక్కా కంకిలు (మక్కజొన్న పొత్తులు), జొన్నలు, శనగలు, రకరకాల పండ్లు, పూలు, బిల్వపత్రాలను భారీగా కొనుగోలు చేశారు. జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.. ముమ్మర ఏర్పాట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ సిబ్బంది, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, ఇతర వసతులతో పాటు మహిళల కోసం తాత్కాలిక బట్టలు మార్చుకునే గదులను ఏర్పాటు చేశారు. గోదావరి తీరం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.

# యోగాలో దండేపల్లి విద్యార్థుల ప్రతిభ

**-రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీనాథ్ ఎంపిక**

**దండేపల్లి, ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి :** జిల్లా స్థాయి సీఎం కప్ యోగా పోటీల్లో దండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మంచిర్యాలలో నిర్వహించిన ఈ పోటీల్లో అండర్-19 విభాగంలో ఎన్. శ్రీనాథ్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, అండర్-14 విభాగంలో విజయ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీనాథ్ త్వరలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పీడీ రవి, ఉపాధ్యాయ బృందం, ఏఏపీసీ ఛైర్మన్, సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చూపి పాఠశాలకు పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.





# మహాశివరాత్రి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మంచిర్యాల, 15, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం మంచిర్యాల పట్టణం లోని కాలేజీ రోడ్ లో గోదావరి పుణ్యస్నానం ఆచరించే భక్తులకు భారతీయ జనతా పార్టీ తరపున మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా శివరాత్రి పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రజలకు సేవ చేయడానికి బీజేపీ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది అని అన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె శ్యాంసుందర్ రావు గారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గాజుల ముకేశ్ గౌడ్ గారు మరియు బీజేపీ కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు,బోట్ల సత్యం గార్లు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమిరీశెట్టి రాజుకుమార్ గారు సెంట్రల్ జోన్ అధ్యక్షులు రంగా శ్రీశైలం గారు బిజెపి నాయకులు పానుగంటి మధు, బింగి ప్రవీణ్,శ్రీనివాస్,రాజబాపు నాగుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ.



**పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 15: ప్రజాజ్యోతి.:** పెంచికల్పేట్ మండలం చెడ్వాయి గ్రామంలో క్రీడాకారులకు క్రికెట్ జట్టుకు టీ-షర్టులు పంపిణీ చేసిన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కారు హరీష్ కి చెడ్వాయి క్రికెట్ టీమ్ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు

# ఘనంగా సేవాలాల్ జయంతి

**జన్నారం,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని బంగారు తండా గ్రామంలో బంజారుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతిని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా గ్రామస్తులు సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భుక్యా నిర్మల రవీందర్, ఉప సర్పంచ్ జగదీష్ నాయక్,కారోబార్ అజ్మీర గోవింద్ నాయక్, ఆలయ కమిటీ ఛైర్మన్ బోడరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు



# భక్తులతో కిటకిటలాడిన గోదావరి నది తీరం

మహాశివరాత్రి సందర్భంగా మంచిర్యాలలో జాతర సందడి

**మంచిర్యాల, 15, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచి ర్యాలలోని గోదావరి నది తీరం భక్తులతో కిటకి టలాడింది. పవిత్ర స్నానాలు ఆచరించేందుకు మంచిర్యాల పట్టణ ప్రజలతో పాటు మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ తదితర కోల్‌బెల్ట్ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గర్మిళ్ల ఫ్లైఓవర్ నుంచి గోదావరి నది తీరం వరకు భక్తుల రద్దీతో జాతరను తలపించే వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నది తీరానికి వాహనాలు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, టూ వీలర్లు, కార్ల కోసం ప్రత్యేక పార్కింగ్ (వాహనాల ఎల్బ్రే) ప్రాంతాన్ని కేటా యించారు. అయితే నది ఇవతల వైపు చుక్క నీరు లేకపోవడంతో భక్తులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇసుకలో దాదాపు కిలోమీటరు మేర నడిచి, అవతల వైపు ప్రవహిస్తున్న నీటిలో పవిత్ర స్నానాలు చేసి భక్తులు తిరుగు ప్రయాణమయ్యారు. స్నానం అనంతరం మహిళలు గోదావరి తల్లికి కుంకుమ, పసుపు, పూలతో పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.



గోదావరి తీరాన ఉన్న శివాలయంలో శివునితో పాటు ఇతర దేవుళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి కావడంతో గర్మిళ్ల ఓవర్‌బ్రిడ్జి నుంచి ఆలయం వరకు, అలాగే నీరు లేని ఇసుక ప్రాంతంలో చిన్నచిన్న వ్యాపారులు కొబ్బరికాయలు, పూజాసామగ్రి విక్రయించారు. బొమ్మలు, బెలూన్లు తదితర వస్తువుల విక్రయంతో వ్యాపార సందడి కూడా కనిపించింది. మొత్తానికి గోదావరి నది తీరమంతా శివనామస్మరణతో మార్మోగుతూ భక్తిభావంతో నిండిన పర్వదినాన్ని సాక్షాత్క రించిందని చెప్పవచ్చు.అదేవిధంగా పట్టణం లోని విశ్వనాథ ఆలయం ,శ్రీమన్నారాయణ ఆలయం తదితర ఆలయాల్లో ఉదయం నుంచే భక్తులు దర్శనం చేసుకున్నారు

# గ్రామంలో అభివృద్ధికి శ్రీకారం

**జైపూర్ : ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ 7వ వార్డులో అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ కామెర మనోహర్ శ్రీకారం చుట్టారు. కాలనీలో రహదారి ఇరువైపులా పెరిగిన తుంగ, పిచ్చి మొక్కల వల్ల స్థానికులకు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో జెసిబి సహాయంతో శుభ్రపరిచే పనులు చేపట్టారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు కాలనీ అభివృద్ధిని ముందజాలో ఉంచుతానని సర్పంచ్ కామెర మనోహర్ తెలిపారు. ప్రస్తుతం పిచ్చి మొక్కలు, తుంగ తొలగింపు పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీలో సీసీ డ్రైనేజీ నిర్మాణం, నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు అవసరమైన చోట కల్వర్టు నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ



పనులు పూర్తయితే కాలనీలో మురుగునీటి సమస్యతో పాటు రాకపోకలకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయని కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో స్థానిక వార్డు సభ్యులు,ఉప సర్పంచ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మందమర్రిలో అగ్నిప్రమాదం: సింగరేణి కార్మికుడి ఇల్లు దగ్ధం.

షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు.

రూ. 8 లక్షల ఆస్తి నష్టం.

**మందమర్రి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్నం లోని శ్రీపతినగర్‌లో ఆదివారం ఉదయం జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఓ సింగరేణి కార్మికుడి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన ఈ ఘటనలో సుమారు రూ. 8 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానిక శ్రీపతినగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి తుమ్మ సదానందం ఆదివారం ఉదయం 7 గంటలకు విధి నిర్వహణ నిమిత్తం డ్యూటీకి వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఆయన భార్య రమణి వేరే గదిలో పనిలో ఉండగా, ఒక్కసారిగా మరో గదిలో మంటలు చెలరేగాయి. సదానందం తల్లి బొందమ్మ మంటలను గమనించి కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. స్థానికులు మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నించి నప్పటికీ, అప్పటికే మంటలు వేగంగా విస్తరించి రెండు గదులను చుట్టుముట్టాయి. ఈ ప్రమాదంలో ఇంట్లోని విలువైన వస్తువులు, కాలి బూడిదయ్యాయి.సుమారు 8 లక్షల రూపాయల వరకు నష్టం సంభవించినట్లు బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. సమాచారం అందుకున్న మందమర్రి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.







## భవానీ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్.

**జన్నారం,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి సందర్భంగా కలమడుగు గోదావరి వద్ద జన్నారం మండల కేంద్రానికి చెందిన భవానీ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత క్యాంప్ నిర్వహించారు. గోదావరి స్నానాలకు వచ్చిన పిల్లలకు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కశ్యప్ శ్రీవాత్సవ్ ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిల్లల కోసం ఉచిత క్యాంప్ నిర్వహించిన భవాని పిల్లల హాస్పిటల్ యజమాన్యాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, రవీందర్, హరీష్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్, కాంగ్రెస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఏఐఏసీఈ కేంద్ర కార్యవర్గ పునర్నిర్మాణం

కొత్త కార్యవర్గాన్ని ప్రకటించిన ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్

**మంచిర్యాల, 15, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఎసీఈ) కేంద్ర కార్యవర్గాన్ని పునర్నిర్మించినట్లు సంస్థ కేంద్ర కమిటీ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం సర్క్యులర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా కోల్ రంగానికి చెందిన ఎగ్జిక్యూటివ్స్ ప్రయోజనాల కోసం కొత్త కార్యవర్గం జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించనుందని తెలిపారు .కేంద్ర కార్యవర్గ పదవులు బాధ్యతలు కన్వీనర్ అండ్ ప్రిన్సిపల్ జనరల్ సెక్రటరీ: పి.కె. సింగ్ రాథోర్ అధ్యక్షుడు, రమేశ్ బెహారి మాథూర్ ఉపాధ్యక్షులు, బినయ్ కుమార్ శ్రీవాస్తవ, ఎస్.ఎన్. సింగ్ జాయింట్ ప్రిన్సిపల్ జనరల్ సెక్రటరీలు, పవన్ కుమార్ టాండన్, ఆర్.ఏ.ఎం. ప్రసాద్ ఖజానాదారు: సంజయ్ కుమార్ మాథూర్ జాయింట్ ఖజానాదారు: పి.కె. శరణ్ దేశవ్యాప్తంగా ప్రతినిధ్యం కొత్త కార్యవర్గంలో కోల్‌కతా, ఆసన్సోల్, పట్నా, రాంచీ, ఢిల్లీ ఎన్సీఆర్, బిలాస్పూర్, కేరళ, బెంగళూరు, భాగల్పూర్ తదితర ప్రాంతాల నుంచి ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు. మహిళా ప్రతినిధులకు కూడా ప్రాధాన్యత కల్పించడం విశేషం. సంస్థ అభినందనలు కొత్తగా నియమితులైన కార్యవర్గ సభ్యులందరికీ ఏఐఏసీఈ అభినందనలు తెలిపింది. జాతీయ స్థాయిలో కోల్ రంగ ఎగ్జిక్యూటివ్స్ సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సర్క్యులర్‌పై ఏఐఏసీఈ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ సంతకం చేశారు. సర్క్యులర్‌ను సంస్థ సభ్యులందరికీ పంపించారు.

## మందమర్రిలో వ్యక్తి మృతి: ఐదు రోజుల తర్వాత వెలుగులోకి..

**మందమర్రి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** ఊరు మందమర్రి చెందిన జంగంపల్లి లక్ష్మణ్ (45) అనారోగ్యంతో తన నివాసంలో మృతి చెందాడు.ఎస్సై జి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్యానికి బానిసైన లక్ష్మణ్,



భార్యాపిల్లలకు దూరంగా ఒంటరిగా నివసిస్తున్నాడు. గతంలో గుండె ఆపరేషన్ అయినా సరే, అతిగా మద్యం సేవిస్తూ ఆహారం సరిగ్గా తీసుకోకపోవడంతో ఆరోగ్యం క్షీణించి మరణించాడు. ఇంటి నుండి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చూడగా, లక్ష్మణ్ మృతదేహం మంచంపై కుళ్ళిన స్థితిలో ఉంది. అతను మృతి చెంది ఐదు రోజులు కావొచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి సోదరుడు రాజలింగు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శివరాత్రి సందర్భంగా వేలాల గట్టు మల్లన్న జాతర వైభవం

**జైపూర్, ఫిబ్రవరి 15: ప్రజా జ్యోతి :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జైపూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ శైవక్షేత్రం వేలాల గట్టు మల్లికార్జున స్వామి ఆలయంలో మల్లన్న జాతర భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ఆరంభమైంది. ఆదివారం తెల్లవారుజామున నుంచే భక్తులు భారీగా తరలివచ్చి గట్టుపైకి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి గంటలకొద్దీ బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. మూడు రోజుల పాటు కొనసాగే ఈ జాతరలో తొలి రోజే సుమారు లక్షా యాభై వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో రమేష్ వెల్లడించారు. భక్తులు బోనాలు సమర్పించడం, పట్నాలు చెల్లించడం, ప్రత్యేక అర్చనలు చేయించడం, ఒడి బియ్యం సమర్పించడం, కేశఖండన వంటి సంప్రదాయ కార్యక్రమాలను భక్తి పరవశంతో నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.

**మల్లన్న సన్నిధిలో మంత్రి వివేక్ వెంకటస్వామి**

ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్



వెంకటస్వామి కుటుంబ సభ్యులతో కలిసి మల్లన్నను దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, శుభిక్షంగా ఉండాలని మల్లన్న ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# శివరాత్రి సందర్భంగా గోదావరి తీరంలో స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:** శివరాత్రి సందర్భంగా మంచిర్యాల గోదావరి తీరంలోని గౌతమేశ్వరాలయం, గోదావరి తీరమంతా శివనామ స్మరణతో మార్మ్రోగింది. తెల్లవారుజాము నుంచే మంచిర్యాల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు నది స్నానం అచరించి గౌతమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్నానానికి విచ్చేసిన భక్తులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు రకరకాల సౌకర్యాలు అందించారు. మంచిర్యాల ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉప్మా అల్పాహారం అందజేశారు. గత 33 సంవత్సరాలుగా గోదావరి తీరంలో ఆర్యవైశ్య సేవాసమితి ఆధ్వర్యంలో వైశ్యులు ఉప్మా అందజేయడం జరుగుతుంది అలాగే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంచినీరు, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీరు అందజేశారు. మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో సిరా పూరి అల్పాహారం అందజేశారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ [బిసి కార్పొరేటర్] ఎవరు.?

- నేడు తేలనున్న కీలక నిర్ణయం
- కాంగ్రెస్ పార్టీ బిసి కార్పొరేటర్ లలో ఉత్కంట

**మంచిర్యాల, 15, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మొదటిసారి ఏర్పాటైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో తొలి మేయర్ ఎవరు ఎన్నికవుతారనే అంశంపై రాజకీయ వర్గాల్లోనూ, ప్రజల్లోనూ ఉత్కంఠ నెలకొంది. మేయర్ పీఠం బీసీలకు కేటాయించడంతో, ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన బీసీ కార్పొరేటర్లలో ఆశలు మరింత పెరిగాయి. ఇటీవల ముగిసిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 44 మంది కార్పొరేటర్లను గెలిపించుకుని స్పష్టమైన ఆధిక్యం సాధించింది. దీంతో మేయర్‌తో పాటు ఉపమేయర్ పీఠాలు కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్లనున్నాయనే అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంచిర్యాలలో రాజకీయ ఉత్కంఠ నరాలు తెగే స్థాయికి చేరిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక్కడి ప్రధాన ట్విస్ట్ ఏమిటంటేమేయర్ ఎంపికపై తుది నిర్ణయం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేతుల్లోనే ఉందని ఇప్పటికే స్పష్టమైంది. నేడు (సోమవారం) జరగనున్న మేయర్, ఉపమేయర్ కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార సమావేశంలోనే మేయర్ పేరు ప్రకటిస్తానని ఆయన ప్రకటించారు. దీంతో బీసీ వర్గానికి చెందిన కార్పొరేటర్లు ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలువురు అభ్యర్థులు క్యాంపుల్లో ఉండగా, "గంపెడు ఆశలతో బంగారు కలలు" కంటున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల సమయంలోనే బీజేపీ ఒక అడుగు ముందుకేసి 57వ డివిజన్ నుంచి పోటీ చేసిన గాజుల ముఖేష్ గౌడ్‌ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించి ప్రచారం నిర్వహించింది. ఆయన గెలిచినప్పటికీ, మొత్తం 158 స్థానాల్లో బీజేపీ కేవలం 5 కార్పొరేటర్లకే పరిమితమైంది. అయినా 57వ డివిజన్ నుంచి గెలిచిన




గాజుల ముఖేష్ గౌడ్‌ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ముందుగానే నియమించారు. బీఆర్ఎస్ నుంచి ఫ్లోర్ లీడర్ ఎవరనే అంశం ఇంకా బయటికి రాలేదు; నేడు ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అలాగే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి గెలిచిన ఇద్దరిలో 8వ డివిజన్ కార్పొరేటర్ మేకల రమేష్, 26 డివిజన్ కార్పొరేటర్ ఇరగడిందల రవి లలో ఎవరు ఫ్లోర్ లీడర్ అన్నది కూడా స్పష్టత లేదు. ఇక జనసేన పార్టీ నుంచి గెలిచిన అగ్గు సాగర్ ఒక్క కార్పొరేటరే కావడంతో ఫ్లోర్ లీడర్ గా అక్కడ ఎలాంటి సందిగ్ధత లేదు. మొత్తంగా నేడు జరగనున్న ప్రమాణ స్వీకార సమావేశంలో ఎన్ని ట్విస్టులు ఉంటాయో, ఎలాంటి కీలక ప్రకటనలు వెలువడతాయో అన్నదానిపై సర్వత్రా ఆసక్తి కొనసాగుతోంది. మంచిర్యాల రాజకీయాలకు దిశానిర్దేశం చేసే ఈ నిర్ణయాన్ని పట్టణం మొత్తం ఉత్కంఠతో ఎదురుచూస్తోంది.

# వేలాల జాతరలో హృదయ విదారక ఘటన



**జైపూర్, ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతి ):** జైపూర్ మండలంలో జరుగుతున్న వేలాల జాతరలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతున్న వేడుకలు ఒక్కసారిగా శోకసంద్రంగా మారాయి. మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించే ఈ జాతరకు నస్పూర్‌కు చెందిన బింగి రాజేందర్ (45) తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యాడు. భక్తుల రద్దీ మధ్య గట్టు మల్లన్న స్వామి దర్శనం కోసం గుట్టపైకి చేరుకుంటుండగా ఆయనకు అకస్మాత్తుగా తీవ్ర గుండెనొప్పి వచ్చింది. అక్కడికక్కడే కుప్పకూలిపోవడంతో పరిసరాల్లో ఉన్న భక్తులు అప్రమ త్తమయ్యారు. తక్షణమే అక్కడ విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే రాజేందర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనతో జాతర ప్రాంగణంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించగా అక్కడి భక్తుల హృదయాలను ఈ ఘటన కలిచివేసింది.

# మహాశివరాత్రి వేళ వెలిగిన ఆకాశదీపాలు

**భక్తిశ్రద్ధలతో శివజ్యోతి (గండ దీపం) ప్రజ్వలన**

**దండేపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శనివారం రాత్రి లింగోద్భవ కాలం సందర్భంగా శివాలయాలతో పాటు ఇళ్ల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో ఆకాశదీపాలను వెలిగించారు. ముఖ్యంగా మహాశివరాత్రి నాడు ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు, సాయంత్రం వేళ వెదురు కర్రలకు ప్రమిదలను అమర్చి "గండ దీపం" వెలిగించి ఆకాశదీపాన్ని ప్రదర్శించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జ్యోతి దర్శనం సకల పాపాలను, గండాలను హరిస్తుందని భక్తుల నమ్మకం. పలువురు వృద్ధులు, దంపతులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి శివనామస్మరణ మధ్య దీపారాధన చేశారు. ఈ ఆకాశదీప కాంతులతో వీధులన్నీ ఆధ్యాత్మికతతో నిండిపోయాయి.



# వయోవృద్ధుల సంక్షేమానికి సంఘటిత ప్రయత్నం

తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా

మంచిర్యాల, 15, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): ప్రస్తుత కాలంలో వయోవృద్ధులు సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్న పరిస్థితుల్లో, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే మానవీయ దృక్పథంతో తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా నిరంతరంగా సేవా కార్యక్రమాలు చేపడుతోంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్ధంగా రావాల్సిన రాయితీలు, హక్కులు వృద్ధులకు అందేలా కృషి చేయడమే సంఘం ప్రధాన లక్ష్యమని అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.ఎం.ఎస్. రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆదివారం తెలిపారు. " సభ్యులుగా చేరండి చేర్పించండి" అంటూ సంఘం ఆశయాలు, ఉద్దేశాలను వివరించారు .నిరక్షరాస్యత, పెరుగుతున్న గృహహింస, సామాజిక రుగ్మతలు, నిరాశనిస్పృహలతో జీవిస్తున్న వృద్ధుల్లో ఆత్మవిశ్వాసం, గౌరవం పెంపొందించడం. ప్రభుత్వాల నుండి చట్టపరంగా రావాల్సిన రాయితీలు, సదుపాయాలు వృద్ధులకు ఇప్పించడం. తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ & సంక్షేమ చట్టం2007, సంబంధిత నియమావళిపై అవగాహన కల్పించడం. సైబర్ మోసాలు నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు. డిజిటల్ లిటరసీ అలాగే భద్రతపై శిక్షణ తరగతులు, విద్యార్థుల్లో విలువలతో కూడిన విద్యను పెంపొందించేందుకు పాఠశాలల్లో అవగాహన తరగతులని తెలిపారు .సంఘ స్థాపన ,విస్తరణ గురించి వివరించారు .వృద్ధుల సంక్షేమం కోసం కొందరు ఔత్సాహికులు 2013లో ఈ సంఘాన్ని



స్థాపించి, ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని రిజిస్టర్ నం. 440/2021తో అధికారికంగా నమోదు చేయించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ గ్రామీణ వ్యవస్థలో పీడిత వృద్ధులకు అందుబాటులో ఉండేలా వృద్ధ కమిటీల ఏర్పాటు జరుగుతోందన్నారు .ఇప్పటికే జన్నారం మండల కమిటీ, దండేపల్లి మండలంలో కొర్విచేల్మ (రాజంపేట) గ్రామ కమిటీ, కొత్తకొమ్ముగూడెం గ్రామ కమిటీ, చింతపల్లి గ్రామ కమిటీ, సి.సి.సి. నస్పూర్ కమిటీలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. బెల్లంపల్లి, మందమర్రి, జైపూర్, భీమారం మండల కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయని తెలిపారు .సంఘ సూత్రాల ప్రకారం అ) ప్రతి సభ్యుడు మరొక సభ్యునికి ప్రేరణగా నిలవడం, అఅ) ఒకరి జీవన విధానం ఇతరులకు ఆదర్శంగా మారడం, అఅఅ) సభ్యుల మధ్య ప్రేరణ, ధైర్యం, సానుకూల ఆలోచనలు పంచుకోవడం అని అన్నారు .ఈ కార్యక్రమాల ద్వారా వయోవృద్ధులకు భరోసా కల్పించి, వారి హక్కులను పరిరక్షించడమే లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.

# సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనపు చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలోని చిక్లి నది తీరాన వెలసిన శివకేశవాలయం ప్రాంగణం మహాశివరాత్రి జాతర సందడితో ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. కాకతీయులు కాలంలో నిర్మించబడిన ఈ చారిత్రక దేవాలయం శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తూ శతాబ్దాల చరిత్రను తనలో దాచుకుని ఉంది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ నిర్వహించే జాతర జిల్లాతో పాటు పొరుగు ప్రాంతాల భక్తులను కూడా ఆకర్షిస్తుంది.ఈ సంవత్సరం కూడా మూడు రోజుల పాటు జరుగనున్న జాతరకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయ ప్రధాన ద్వారాల వద్ద బారులు తీరిన భక్తులు "ఓం నమశ్శివాయ" నినాదాలతో భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ప్రత్యేక అభిషేకాలు, రుద్రహోమాలు, లింగార్చనలు, రాత్రి జాగరణ కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అయితే జాతర ప్రాంగణంలో కొన్ని సమస్యలు భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా ప్రాంగణం మొత్తం దుమ్ముతో నిండిపోవడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారు,పడ్డారు. దుమ్ము తగ్గించేందుకు తరచుగా నీటిని చల్లే ఏర్పాట్లు చేయాలని భక్తులు సూచిస్తున్నారు. అలాగే తగినంత నీడ లేకపోవడంతో మధ్యాహ్న సమయంలో వేడి తీవ్రంగా ఉండటంతో దర్శనం కోసం వేచి ఉన్నవారికి కష్టాలు ఎదురవుతున్నాయి. తాగునీటి సదుపాయాలు కొన్ని చోట్ల మాత్రమే ఉండటంతో పొడవాటి క్యూలలో నిలబడాల్సి వస్తోందని భక్తులు వాపోతున్నారు. అదనపు వాటర్ ట్యాంకులు, మొబైల్ వాటర్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల సంఖ్య పెంచాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. భద్రతా పరంగా కూడా మరింత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారీ రద్దీ నేపథ్యంలో పోలీసు బలగాలను పెంచి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బృందాలను నియమిస్తే



రాకపోకలు సులభతరం అవుతాయని సూచిస్తున్నారు. పార్కింగ్ స్థలాలను విస్తరించి, వాహనాల క్రమబద్ధీకరణపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అత్యవసర పరిస్థితుల కోసం వైద్యశిబిరాలు, అంబులెన్స్ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ, ఉంచితే మరింత భద్రత కలుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జాతర ప్రాంగణంలో అనుమతులు లేని దుకాణాలు, అసంగత కార్యకలాపాలపై పర్యవేక్షణ అవసరమని కొందరు సూచిస్తున్నారు. ధరల నియంత్రణ, నాణ్యమైన ప్రసాదాల విక్రయంపై చర్యలు తీసుకుంటే భక్తులకు మేలు జరుగుతుందని అంటున్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక మహోత్సవం భక్తులకు మరపురాని అనుభూతిని కలిగించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. చారిత్రక ప్రాధాన్యం గల ఈ జాతర రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా సమగ్ర ప్రణాళికతో నిర్వహిస్తే మరింత ఆదర్శవంతంగా నిలుస్తుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. భక్తి, చరిత్ర, సాంస్కృతిక సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచే ఈ మహాశివరాత్రి జాతర విజయవంతంగా సాగేందుకు అధికారులు అదనపు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# శివరాత్రి సందర్భంగా గోదావరి తీరంలో స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలు



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి: శివరాత్రి సందర్భంగా మంచిర్యాల గోదావరి తీరంలోని గౌతమేశ్వరాలయం, గోదావరి తీరమంతా శివనామ స్మరణతో మార్మోగింది. తెల్లవారుజాము నుంచే మంచిర్యాల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు నది స్నానం అచరించి గౌతమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్నానానికి విచ్చేసిన భక్తులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు రకరకాల సౌకర్యాలు అందించారు. మంచిర్యాల ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉప్మా అల్పాహారం అందజేశారు. గత 33 సంవత్సరాలుగా గోదావరి తీరంలో ఆర్యవైశ్య సేవాసమితి ఆధ్వర్యంలో వైశ్యులు ఉప్మా అందజేయడం జరుగుతుంది అలాగే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంచినీరు, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీరు అందజేశారు. మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో సిరా పూరి అల్పాహారం అందజేశారు.

## ఈస్గావ్ శివమల్లన్న స్వామి జాతర సందర్భంగా భక్తుల క్యూ లైన్,ట్రాఫిక్ కంట్రోలింగ్ వివిధ సేవలను అందించిన కాగజ్నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు యూనిట్ ప్రోగ్రాం ఆఫీ సర్ తూడూరు దత్తాత్రేయ




ఫిబ్రవరి 15, సిర్పూర్ (టి) నియోజకవర్గం, ప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్,మహా శివ రాత్రి పండుగను పురస్కరించు కొని ఈస్ గావ్ శివ మల్లన్న జాతర కు సిర్పూర్ కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రత్యేక అధికారి తుదూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కు చెందిన 55మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా మేము కూడా సదా శివమల్లన్న సేవలో అంటూ ముం దుకు వచ్చి జాతరకు వచ్చిన భక్తులకు క్యూలైన్ క్రమంలో నిలబెట్టి ట్రాఫిక్ కంట్రోలింగ్ చేశారు.అదేవిధంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకూడదనే సదుద్దేశంతో వివిధ రకాలసేవలు అందించారు. భక్తు ల సౌకర్యంకోసంసేవలు అందిస్తు న్న విద్యార్థులు కాగజ్నగర్ గవర్న మెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కే. శ్రీదేవి, ప్రోత్సహిస్తూ అభినందించారు.ఈ కార్యక్రమం లో లెక్చరర్లు ఎం.సతీష్, సంతోష్ విద్యార్థులు రతనకుమార్, మని కాంత్,సుష్మ, లావణ్య,ాపోచూబాయ్,శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి జాతరలో కిక్కిరిసిన కత్తెరశాల మల్లన్న ,వేలాల గట్టు మల్లన్న , ఆలయాలు పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్ దంపతులు

**మంచిర్యాల, 15, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూరు మండలంలోని కత్తెరశాల మల్లన్న ఆలయం , జైపూర్ మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం వేలాల గట్టు మల్లన్న, వద్ద భక్తుల రద్దీ నెలకొంది. తెలంగాణతో పాటు మహారాష్ట్ర నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, కొండపై వెలసిన మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో మంత్రి వివేక్ దంపతుల ప్రత్యేక దర్శనం చేసుకున్నారు . కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సరోజా దంపతులు మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, ఒగ్గు డోలు చప్పులతో ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. భక్తుల రాకపోకలతో జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కత్తెరశాల మల్లన్న ఆలయంలో పూజలు చెన్నూరు మండలంలోని కత్తెరశాల మల్లన్న ఆలయంలోనూ మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తన కాన్వాయ్ వల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే



ఉద్దేశంతో గుట్ట క్రింది నుంచి సుమారు మూడు కిలోమీటర్లు సామాన్య భక్తుడిలా నడుచుకుంటూ ఆలయానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**సేవలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి ..........**

అనంతరం చెన్నూరు పట్టణంలో నిర్వహించిన సేవలాల్ జయంతి ఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. సేవలాల్ జయంతి ర్యాలీలో భాగంగా నడిచారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లడారు .రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు . మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి, పంటలు సమృద్ధిగా పండాల

## మహాశివరాత్రి అసౌకర్యాల కొరవడి తీర్చాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలం కేంద్రంలో చిక్లినది తీరాన అద్భుత శిల్ప కౌశలంతో నిర్మితమైన శివకేశవాలయం మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తి శోభతో కళకళలాడుతోంది. కాకతీయుల కాలానికి చెందిన చారిత్రక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా వేలాది మంది భక్తులను ఆహ్వానిస్తూ ఆధ్యాత్మిక కాంతితో వెలుగొందుతోంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతర కోసం ఆలయ కమిటీ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. మొదటి రోజు ఉదయం నుంచే శివయ్య దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు, కుటుంబ సమేతంగా వచ్చిన యాత్రికులు, గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తకోటులు ఆలయ ప్రాంగణాన్ని నిండజేశారు. “ఓం నమశ్శివాయ” నినాదాలతో గగనం మారుమోగుతోంది. చారిత్రక వైభవం కాకతీయుల పాలన కాలంలో నిర్మితమైందని స్థానికులు విశ్వసించే ఈ దేవాలయం శిల్ప సంపదకు నిలువెత్తు సాక్ష్యం. రాతి స్తంభాలపై చెక్కిన శిల్పాలు, గర్భగుడిలో వెలసిన శివలింగం, ఆలయ నిర్మాణ శైలి చారిత్రక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తరతరాలుగా కొనసాగుతున్న జాతర సంప్రదాయం ఈ ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. రథోత్సవం జాతరలో మహాఘట్టం చిక్లినది తీరాన నిర్వహించే రథోత్సవం జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. రంగురంగుల పూలతో, విద్యుద్దీపాలతో అలంకరించిన రథాన్ని భక్తులు సమిష్టిగా లాగుతూ శివనామ స్మరణలో పాల్గొంటారు. ఈ రథయాత్రను తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు చేరుకుంటారు. భక్తి, భక్తుల ఏకత్వం, గ్రామీణ సంస్కృతి కలసి ఆ దృశ్యాన్ని మహోత్సవంగా మలుస్తాయి. ఏర్పాట్లుడ కాని కనిపిస్తున్న కొరతలు జాతర ఘనంగా నిర్వహించేందుకు కమిటీ తాగునీరు, అన్నదానం, వైద్య శిబిరం, పార్కింగ్ సదుపాయాలు కల్పించినట్లు తెలుస్తోంది. భద్రతా చర్యల కోసం పోలీసు శాఖతో సమన్వయం కూడా కొనసాగుతోంది. అయినప్పటికీ భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుంటే ప్రాంగణంలో మరింత మెరుగైన సదుపాయాలు అవసరమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రత్యేకంగా దుమ్ము ధూళి ఎక్కువగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాంగణంలో నీటి చల్లింపు తగినంతగా లేకపోవడం వల్ల



గాలి ద్వారా ఎగిరే ధూళి చిన్నారులు, వృద్ధులు, మహిళలకు అసౌకర్యం కలిగిస్తోంది. తాత్కాలిక షెడ్లు, కూర్చునే బెంచీలు మరింతగా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. వృద్ధులు, వికలాంగులు, చిన్నారుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని స్థానికులు సూచిస్తున్నారు. స్వచ్ఛతపై మరింత శ్రద్ధ అవసరం సేవాదళాలు పరిశుభ్రతపై దృష్టి సారించినప్పటికీ, భారీగా చేరుతున్న జనసందోహం కారణంగా చెత్త పేరుకుపోతున్నట్లు కనిపిస్తోంది. తాత్కాలిక మరుగుదొడ్లు తగిన సంఖ్యలో లేకపోవడం భక్తులకు ఇబ్బంది కలిగిస్తోంది. చెత్త బుట్టలు మరింతగా ఏర్పాటు చేసి, తరచూ శుభ్రపరిచే చర్యలు తీసుకుంటే పరిశుభ్రత మెరుగుపడుతుందని ప్రజలు సూచిస్తున్నారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం జాతర సందర్భంగా పూజా సామగ్రి దుకాణాలు, బొమ్మలు, మిఠాయిలు, గ్రామీణ హస్తకళా వస్తువుల స్టాళ్లు పెద్ద సంఖ్యలో ఏర్పాటయ్యాయి. చిన్న వ్యాపారులకు ఇది ఆదాయ వనరుగా మారింది. గ్రామీణ కళాకారులు తమ హస్తకళా ఉత్పత్తులను విక్రయిస్తూ మంచి లాభాలు పొందుతున్నారు. భద్రతా ఏర్పాట్లు పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణలో పాల్గొంటోంది. అత్యవసర పరిస్థితుల సదుపాయం కూడా అందుబాటులో ఉంచినట్లు సమాచారం. చిక్లినది తీరాన వెలసిన ఈ శివ క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తూ ప్రాంతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. మహాశివరాత్రి సందర్భంగా మరోసారి తన చారిత్రక వైభవాన్ని చాటుకుంటున్న ఈ ఆలయం భక్తుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోంది. అధికారులు, ఆలయ కమిటీ, స్థానిక ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగితే జాతర మరింత విజయవంతం అవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. భక్తుల కోరికల మేరకు సౌకర్యాల విస్తరణ చేపడితే ఈ మహోత్సవం భవిష్యత్తులో మరింత వైభవంగా నిలుస్తుందనడం సందేహం లేదు.

## ఆసిఫాబాద్, కాగజ్నగర్ లో నేడు జరగనున్న పూరపాలక ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన కౌన్సిలర్లకు విప్ జారీ చేసిన డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఫిబ్రవరి15, సిర్పూర్(టి) నియోజకవర్గంబిప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 16న జరగనున్న పురపాలక ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన కౌన్సిలర్లకు విప్ జారీ చేసినట్లు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో విప్గా ఆత్రం కృష్ణమ్మ,కాగజ్ నగర్ మున్సిపా లిటీలో విప్గా కచ్చకాయల జ్యోతి ఎన్నికైన కాంగ్రెస్ సభ్యుల కు విప్ పత్రాలను జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విప్ పత్రా లను పురపాలక ఎన్నికల ప్రత్యేక అధికారులకు అధికారికంగా అందజేసినట్లు తెలిపారు. సోమవారం జరిగే ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయానికి అనుగుణంగా కాంగ్రెస్ సభ్యులు తప్పనిసరిగా హాజరై ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన విడుదల చేశారు.



APPOINTED AS WHIP

No. MPL/Elec./230

From
B. Mahesh Kumar Goud, MLC
President,
Telangana Pradesh Congress Committee,
Gandhi Bhavan, Hyderabad-500001

To
The Officer authorized by the District Collector to con...
election of CHAIRPERSON / VICE-CHAIRPERSON ...
KAGAZNAGAR MUNICIPALITY of KUMARAM BHE...
ASIFABAD DISTRICT.

Sir,

Sub:- Elections to Chairperson / Vice-Chairperson of Municipality & Mayor / Deputy Mayor of Municipal Co... - Intimation about person appointed as Whip - Reg.

Ref :- TGSEC Election Notification No. 209/TGSEC/ULBs/2026, Dated: 27-01-2026.

I wish to inform that our party, hereby, appoint the following person as Whip for the elections mentioned...

| | | |
|---|---|---|
| 1 | Name of the Municipality / Municipal Corporation | KAGAZNAGAR MUNICIPALITY |
| 2 | Name of the functionary appointed as Whip | Kachakayala Jyothi |
| 3 | Position or designation in the Party | Mahila Congress preside... Kagaznagar Municipalit... |
| 4 | Specimen signature of the person appointed as Whip | |

* The notice of Annexure - II given earlier appointing Shri / Smt. / Kum. ... as Whip is, hereby, rescinded.

The specimen signatures of the person appointed as Whip is given below -

Specimen signatures of Shri / Smt. / Kum Kachakayala Jyothi

(a) (b) (c)

Yours faithfully,

Place : Hyderabad
Date : 14-02-2026

## నచ్చిన వారిని, పరిచయస్తులను ప్రత్యేకంగా పలకరిస్తూ మైక్‌ను



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వాంకిడి మండల కేంద్రంలోని శివకేశవాలయం భక్తజన సంద్రంతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి శివయ్య నామంతోనే నినాదాలతో మార్మోగింది. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలు, సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో శివకేశవులకు ప్రత్యేక అభిషేకాలు, రుద్రపారాయణాలు, అర్చనలు ఘనంగా నిర్వహించగా భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించి మొక్కులు చెల్లించుకున్నారు. చిక్లీ నది తీరాన జరుగుతున్న జాతరలో రంగురంగుల దుకాణాలు, భక్తి గీతాల కార్యక్రమాలు, వివిధ వినోద ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కుటుంబాలతో వచ్చిన భక్తులు జాతర సందడిని ఆస్వాదించారు. పిల్లలు ఆటబొమ్మల దుకాణాల వద్ద సందడి చేయగా, మహిళలు పూజా సామగ్రి కొనుగోలు చేస్తూ కనిపించారు. అయితే జాతర నిర్వహణలో కొన్ని లోపాలు బయటపడినట్లు భక్తులు ఆరోపించారు. తాగునీటి కొరత, తాత్కాలిక మరుగుదొడ్ల లేమి, పార్కింగ్ సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా భారీ రద్దీకి తగిన సౌకర్యాలు లేకపోవడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్రంగా అవస్థలు పడ్డారు. జాతర ప్రాంగణంలో శుభ్రతా నిర్వహణపై కూడా భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక జాతర సందర్భంగా మైక్ ప్రకటనల వ్యవహారం కూడా చర్చనీయాంశమైంది. నిర్వాహకులు ఏర్పాటు చేసిన మైక్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, అత్యవసర ప్రకటనలు తెలియజేయాల్సి ఉండగా, కొంతమంది నిర్వాహకులు తనకు నచ్చిన వారిని, పరిచయస్తులను ప్రత్యేకంగా పలకరిస్తూ మైక్‌ను వినియోగించారని కొందరు భక్తులు ఆరోపించారు. “మహాశివరాత్రి వంటి పవిత్ర వేడుకలో వ్యక్తిగత ప్రచారం చేయడం సరికాదు” అంటూ భక్తులు అభిప్రాయపడ్డారు. అత్యవసర సమాచారం, భక్తులకు ఉపయోగపడే సూచనలు మాత్రమే ప్రకటించాలనే నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. అయితే నిర్వాహకులు మాత్రం, కొంత గందరగోళ పరిస్థితుల్లో స్వచ్ఛందంగా సహకరించిన వారిని అభినందించే క్రమంలో పేర్లు ప్రకటించామని తెలిపారు.

# కెరమేరి మండలంలో ఎంపీటీసీగా పోటీకి సిద్ధం సెండే దత్తు

**కేరమేరి పిబ్రవరి 15 ప్రజా జ్యోతి:** కెరమేరి మండలంలో స్థానిక రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్న యువ నాయకుడు సెండే దత్తు కీలక ప్రకటన చేశారు. అవకాశం లభిస్తే ఎంపీటీసీ (మండల పరిషత్ టెరిటోరియల్ కానిస్టిట్యుయెన్సీ)గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతులకు అవసరమైన సహాయం అందించడం తన ప్రధాన లక్ష్యాలని దత్తు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. కెరమేరి మండల ప్రజల ఆశీర్వాదం, మద్దతు లభిస్తే సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేస్తానని సెండే దత్తు స్పష్టం చేశారు. మండల రాజకీయాల్లో ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది.



# ఆలయాన్ని తెలంగాణ దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలి



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలో చిక్లీ వాగు తీరాన వెలసిన శివకేశవాలయం శతాబ్దాల చరిత్రను మోస్తున్న ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలిచిందని వాంకిడి మండల సిపిఐ సహాయక కార్యదర్శి కోదురుపాక మహేష్ తెలిపారు. ఆయన మాటా్లడుతూ.. సుమారు 1200 సంవత్సరాల నాటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ఆలయం కాకతీయుల కళాత్మక వైభవానికి ప్రతీకగా భావించబడుతోందన్నారు. శిల్పకళ, నిర్మాణ శైలి, స్తంభాల అలంకరణ తదితర ఇవి కలిపి ఈ ఆలయాన్ని ప్రత్యేక స్థాయికి తీసుకెళ్లాయి. స్థానిక ప్రజల విశ్వాసంలో ఈ దేవాలయం కేవలం పూజా స్థలం మాత్రమే కాకుండా వారి సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు చిహ్నంగా నిలుస్తోంది. ఈ శివకేశవాలయం నిర్మాణ శైలి వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడి శైలిని పోలి ఉండడం విశేషం. శిల్పాల్లో కనిపించే సున్నితమైన నక్షత్రాకార అలంకరణలు, స్తంభాలపై చెక్కబడిన రూపకళ, గర్భగుడి నిర్మాణం అన్ని ఇవి కాకతీయుల శిల్పనైపుణ్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. శివుడు మరియు కేశవుడు ఒకే ప్రాంగణంలో ఆరాధించబడటం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. భక్తుల మాటల్లో చెప్పాలంటే “శివకేశవుల సన్నిధి” అనే భావనకు జీవం పోసిన క్షేత్రం ఇదే. అయితే కాలగమనంలో తగిన సంరక్షణ లేక ఆలయం శిథిలావస్థకు చేరుకుంటోందనే ఆవేదన భక్తుల్లో పెరుగుతోంది. ముఖ్యంగా చిక్లీ వాగు పక్కనే ఉండటం వల్ల ఉత్తర భాగం వాగు కోతకు గురవుతోంది. వర్షాకాలంలో వాగు ఉధృతి పెరగడంతో ఆలయ ప్రాకార గోడలకు, స్తంభాలకు ప్రమాదం ఏర్పడుతోంది. ఇప్పటికే కొన్ని భాగాలు దెబ్బతిన్నాయని స్థానికులు చెబుతున్నారు. సరైన రక్షణ గోడలు, పరిరక్షణ చర్యలు లేకపోతే భవిష్యత్తులో ఈ చారిత్రక కట్టడం మరింత నష్టపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఆలయం వెబ్‌సైట్‌లో ప్రముఖ పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందినప్పటికీ, నిర్వహణ పరంగా మాత్రం స్పష్టమైన వ్యవస్థ కనిపించడం లేదు. పర్యాటక ప్రాంతంగా గుర్తింపు ఉండటం ఒకవైపు గర్వకారణమే అయినా, స్థిరమైన నిర్వహణ వ్యవస్థ లేకపోతే ఆ గుర్తింపే సరిపోదని స్థానికులు అంటున్నారు. శుభ్రత, భద్రత, పూజా నిర్వహణ, అభివృద్ధి తదితర అంశాల్లో ప్రణాళికాబద్ధమైన చర్యలు అవసరమని భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలయాన్ని తెలంగాణ దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలనే డిమాండ్ మరింత బలపడుతోందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తే ధూపదీప నైవేద్యాలు, నిత్యపూజల నిర్వహణ, అర్చక నియామకం, ఆలయ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు వంటి అంశాలు వ్యవస్థబద్ధంగా అమలు అయ్యే అవకాశముంది. ముఖ్యంగా చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఆలయాలకు సంరక్షణ నిధులు అందించే విధానం ఉన్నందున, ఈ శివకేశవాలయానికి కూడా అభివృద్ధి దిశగా ఊపిరి పోసే అవకాశం ఉందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల అభిప్రాయం ప్రకారం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు చొరవ చూపి దేవాదాయ శాఖ కమిషనర్‌కు అధికారికంగా విన్నపం సమర్పిస్తే ప్రక్రియ వేగవంతం కావచ్చు. ఒకసారి శాఖ పరిధిలోకి వస్తే ఆలయ పరిరక్షణకు చట్టబద్ధ రక్షణ లభిస్తుంది. అలాగే వాగు కోత నివారణకు ఇరిగేషన్ శాఖ, పురావస్తు శాఖలతో సమన్వయం చేసి ప్రత్యేక చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటివరకు ఆలయ అభివృద్ధి కోసం స్పష్టమైన స్థానిక కమిటీ లేదా సమగ్ర కార్యాచరణ కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో భక్తులు స్వచ్ఛందంగా శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టినా, అది దీర్ఘకాలిక పరిష్కారం కాదని వారు చెబుతున్నారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవడం కోసం ప్రభుత్వ స్థాయిలోనే చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో శివకేశవాలయం భవిష్యత్తు ఎలా ఉండబోతుందన్న ప్రశ్న స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు వేలాది మంది భక్తుల ఆరాధన, మరోవైపు శతాబ్దాల చరిత్రఈ రెండు విలువలను కాపాడుకోవాలంటే సమన్వయంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకు రావడం, పరిరక్షణ చర్యలు చేపట్టడం, పర్యాటక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం వంటి అంశాలు అమలు అయితే ఈ ఆలయం మరోసారి తన వైభవాన్ని చాటుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. చిక్లీ వాగు తీరాన నిలిచిన ఈ చారిత్రక శివకేశవాలయం కేవలం ఒక ఆలయం మాత్రమే కాదు; అది ప్రాంతీయ సంస్కృతి, చరిత్ర, భక్తి సంప్రదాయాల కలయిక. దీనిని సంరక్షించడం అంటే ఒక తరం నుంచి మరొక తరానికి వారసత్వాన్ని అందించడం వంటిదే. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, స్థానిక భక్తులు తదితరులు కలిసి కృషి చేస్తే ఈ ఆలయం భవిష్యత్తులో తెలంగాణ చారిత్రక కట్టడాలలో ప్రత్యేక స్థానం సంపాదించగలదనే ఆశాభావం వ్యక్తమవు తోందని పేర్కొన్నారు.



# గత సంవత్సరాలతో పోలిస్తే ఈసారి జాతర ప్రాంగణంలో విస్తీర్ణమైన స్థలం ఖాళీగా

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వాంకిడి మండల కేంద్రంలోని శివకేశవాలయం భక్తుల సందడితో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. సుదూర ప్రాంతాల నుంచి వందలాది వాహనాల్లో భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శివకేశవులకు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, అష్టోత్తర శతనామార్చనలు ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య నిర్వహించిన అభిషేక కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. అనంతరం చిక్లీ నది తీరాన జరుగుతున్న జాతరకు భక్తులు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సౌకర్యంగా దర్శనం చేసుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే, తాగునీరు, పారిశుధ్య సదుపాయాల పరంగా మరింత మెరుగైన ఏర్పాట్లు అవసరమని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు, చెత్త సేకరణ బిందెలు తగిన సంఖ్యలో లేకపోవడం కొంత అసౌకర్యానికి దారితీసినట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించి, వచ్చే సంవత్సరాల్లో మరింత విస్తృత ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు. మొత్తానికి మహాశివరాత్రి సందర్భంగా శివకేశవాలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తుల రద్దీతో మండల కేంద్రం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సరైన ప్రణాళిక, సమగ్ర ఏర్పాట్లతో జాతరను మరింత విజయవంతంగా నిర్వహించవచ్చని ప్రజలు భావిస్తున్నారు.

# దైవం మానవ రూపంలో ఉదారత స్వభావాన్ని చాటుకున్న చిన్నారి

**నిర్మల్, ఫిబ్రవరి 15 ( 4 ):** నిర్మల్ మండలం రత్నాపూర్ కాండ్లీ గ్రామ బస్సు షెల్టర్ లో గత పది సంవత్సరాలుగా నివసిస్తున్న 70 సంవత్సరాల వయసు గల నిరుపేద వృద్ధురాలు ఎల్లమ్మ కొడుకు, కోడలు మరణించడం జరిగింది. మనవడు ఏడు సంవత్సరాల చత్రపతిని పోషిస్తూ కడు పేదరికంలో జీవనం సాగిస్తున్నది. అటువంటి వారికి చిన్నారి సాయి సహస్ర నూనెల తన ఉదారత స్వభావంతో 20 కేజీల సన్న బియ్యం నిత్యవసర వస్తువులు, పండ్లు బాబుకు రెండు జతల డ్రెస్సులు అందించడం జరిగింది. సాయి సహస్ర మాట్లాడుతూ వీరికి ప్రభుత్వం గుర్తించి తగిన సహాయ సహకారాలు అందించాలని వృద్ధాప్య పింఛను బాబుకు చదువుకు, ఆర్థిక సాయం చేసి ఉండడానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



# శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

**వేలాది మంది భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు**

**వసతులు ఏర్పాట్లు పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్**

**ఖానాపూర్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి ):** పవిత్ర మహా శివరాత్రి సందర్భంగా శివ నామ స్మరణలతో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి ఖానాపూర్ పట్టణంలోని పరమ పావని ఉత్తరవాహిని గౌతమి గోదావరి నదిలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం వేలాదిమంది భక్తులు గోదావరి నదిలో స్నానాలకు ఉదయం5 గంటల నుంచే గోదావరి నదిలోకి బారులు తీరి పుణ్య స్నానాలు ఆచరించడానికి భక్తుల తాకిడి మొదలైంది ఒంటిగంట వరకు పట్టణంలో శ్రీరామ్నగర్ నుండి గోదావరి నది వరకు భక్తులతో కిక్కిరిసిపోయింది పుణ్యస్నానాలు అనంతరం గోదావరి నదికి సమీపంలోని గంగ గౌరీ ఆలయంతో పాటు విఠలేశ్వర స్వామి దేవాలయము అతి పురాతన ఆలయమైన అన్నపూర్ణ, భక్త శివమార్కండేయ దేవాలయం పద్మావతి నగర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయలలో ప్రత్యేక పూజలు అర్చనలు భక్తులు నిర్వహించుకొని భక్తిని చాటుకున్నారు గోదావరి సమీపంలోని గంగా గౌరి ఆలయంలో గంగపుత్రులచే ప్రసాద వితరణ జరగగా విఠలేశ్వరా లయంలో అర్చకులు మంత్రరాజ్యం దేవేందర్ ఆంజనేయ ఆలయంలో ప్రవీన్ శర్మ పురాతన అన్నపూర్ణ ఆలయంలో విష్ణుభట్ల రాఘవ శర్మ భక్త శివ మార్కండేయ ఆలయంలో పిస్కాటి పాపారావు ప్రసన్నాంజనేయ ఆలయంలో నిమ్మగడ్డ సందీప్ శర్మలు భక్తులకు ప్రత్యేక పూజలు అర్చనలు గావించారు మండలంలోని దిలావర్పూర్ రంగాపేట, మస్కాపూర్ బాదన్కుర్తి,గంగయ్య పేట, తర్లపాడు లోని ఓంకారేశ్వర శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి శివునికి బిలువ పత్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్నారు. శివరాత్రి సందర్భంగా పలు దేవాలయాల్లో వేలాది మంది భక్తుల సమక్షంలో శివపార్వతుల కళ్యాణి నిర్వహించారు. శివనామ స్మరణతో



శివాలయాలు మారుమోగాయి. ఖానాపూర్ లోని గోదావరి నది వద్ద మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా చిన్న పిల్లల కొరకు షవర్ బాత్ ఏర్పాటు చేశారు. పుణ్య స్థానాలకు వచ్చే భక్తులకు సిఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో దేవాలయాల వద్ద ఎస్సై రాహుల్ గై క్వాడ్ భారీ బందోబస్తు నిర్వహించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు తో పాటు త్రాగునీరు సౌకర్యాలు కల్పించగా భక్తుల సౌకర్యం పూజ సామాగ్రులు తాత్కాలిక దుకాణాలతో పాటు ఉపవాసం లేని వారికి అల్పాహార హోటలను ఏర్పాటుచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ శాఖ పరిశీలించారు. ఘనంగా శివపార్వతుల కళ్యాణం అర్ధరాత్రి బిల్వపత్రం బి(ప్రతి ఆకుల )సమర్పణ పట్టణంలోని అతి పురాతన మహాదేవ అన్నపూర్ణ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం రాజు శర్మ రాఘవశర్మల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన అనంతరం అర్ధరాత్రి భక్తులు బిల్వపత్రం శివలింగాలపై సమర్పించి భక్తిని చాటుకునేందుకు వేలాదిగా ఆలయానికి చేరుకుంటారు మొత్తానికి శివరాత్రి పర్వదినం ఉదయం నుండి అర్ధరాత్రి వరకు దేవాలయాలతో పాటు తమ తమ ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి 12 గంటలు రాత్రి వరకు మేలుకో ఉండి జాగరణను పూర్తి చేసి సోమవారం ఉదయం ఉపవాసాన్ని వితరణ చేస్తారు

# నమో శంకర సిడి ఆవిష్కరణ

**సారంగాపూర్, ఫిబ్రవరి 15,ప్రజా జ్యోతి :** యాకర్ పల్లి గ్రామంలోని బసవేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా బోరిగామ గ్రామానికి చెందిన కొండూరు పోతన్న రచించిన నమో శంకర సిడిని సారంగాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండూరు పోతన్న రచించిన పాట చాలా చక్కగా ఉందని అధ్యంతం శంకరుని యొక్క గుణగణాలను వర్ణిస్తూ భక్తులను ఆకట్టుకొని విధంగా రచించారని అన్నారు. లిరిక్, రైటర్ కొండూరు పోతన్న మాట్లాడుతూ తాను సునో యాప్ ద్వారా తాను రచించిన లిరిక్స్ తో చక్కని మ్యూజిక్ గాత్రంతో శివుడిపై భక్తిపాటను శివరాత్రి సందర్భంగా ఆవిష్కరించడం సంతోషదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా కొండూరు పోతన్న ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లకొండ దివ్య నవీన్,బసవేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బోరిగాం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు చిన్నోళ్ల రాజ్ కుమార్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నారాయణ, అరవింద్ ప్రసాద్ ఆలయ పూజారి అభి పాల్గొన్నారు.





## లింగాపూర్‌లో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**కడెం, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** మండలంలోని లింగాపూర్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం నుంచి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో అత్యం త వైభవంగా నిర్వహించారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని తిలకించడానికి మండ లంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆలయానికి తరలివచ్చి శివపా ర్వతుల దర్శనం చేసుకున్నారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించు కొని ఆలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మారు మ్రోగింది.

## కడెం లో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**కడెం, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** మండలంలోని బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవా లాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాండ్వాపూర్ తండా నుండి కడెం మండల కేంద్రం వరకు సాంప్రదాయ వస్త్రాలు ధరించి నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని సంత్ శ్రీ సేవాలాల్ విగ్రహానికి పాలాభి షేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల బంజారా పెద్దలు, బంజారాలు పాల్గొన్నారు.

# శివయ్య కరుణ చూపు

- శివాలయంలో 24 వ వార్డు కౌన్సిలర్ ప్రత్యేక పూజలు
- ప్రత్యేక పూజలో పాల్గొన్న ఒడిసెల లక్ష్మి శ్రీనివాస్, అర్జున్

**నిర్మల్, ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా కాల్వ గడ్డ శివాలయంలో 24వ వార్డ్ కౌన్సిలర్ ఒడిసెల లక్ష్మి శ్రీనివాస్, ఒడిసెల అర్జున్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ చైర్మన్ వారికి శాలువాతో సన్మానించడం జరిగింది.ఆలయ పూజారి సిర్గ.నరేందర్ శర్మ తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. అన్నప్రసాద వితరణ కొరకు ఒడిసెల లక్ష్మి శ్రీనివాస్,అర్జున్ ఐదువేల రూపాయలు శివాలయ ఆలయ చైర్మన్ రేకుల అశోక్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ క్యాషియర్ గుజరాతి దినేష్,ఆలయ ప్రధాన కార్యదర్శి పతికే రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, గుండోజి గవాస్కర్, ఎడిపల్లి నరేష్, మారుతి,మణికంఠ, రేకుల రాజు, శేఖర్, కిషోర్,మనోజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**పూజలో పాల్గొన్న భక్తులు**



**నేరడిగొండ ఫిబ్రవరి 15( ప్రజాజ్యోతి):** కుమారి గాజిలీ గ్రామాల మధ్యన గాజిలి గుట్టపై దాదాపు 200 సంవత్సరాల పైచిలుకు నుంచి శ్రీ రాజరాజేశ్వర శివాలయం వెలిసిందని గ్రామ పెద్దల ద్వారా తెలిసిన విషయం ఈ ఆలయాన్ని వొర్స (సదు) రాజారాం అప్పట్లో ఈ గుడిలో ఉన్న లింగాన్ని జ్యోతిర్లింగాలలో ఒకటైన కాశీ విశ్వేశ్వర ఆలయం నుంచి తీసుకొచ్చి ఇక్కడ ప్రతిష్టించారు అని పెద్దలు చెప్తున్నారు. అప్పటి పూజారి జంగం శంకరయ్య రోజు రెండు కిలోమీటర్ల కాలినడకన వెళ్లి శివాలయంలో పూజలు చేసేవారు.అని ఈ శివాలయ నిర్వాహకులు తెలిపారు. యాదవ సంఘ సభ్యులు ఇతర కులస్తులు కూడా తన ఇంటి ఇలవేల్పుగా భావిస్తారు. అప్పటినుంచి పూజా కార్యక్రమాలు అభిషేక అర్చనాదులు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారని ఈ శివాలయాన్ని ప్రతి మహాశివరాత్రి రోజున రెండు రోజులు అర్చన అభిషేకాలు జాగరణ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారని వారు తెలిపారు. శివాలయం కుమారి గాజిలి పరిసర గ్రామాల ప్రజలు ఈ ఆలయాన్ని సందర్శించి తమ మొక్కులు తీర్చుకుంటారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఈ ఆలయం ఎండోమెంట్ పరిధిలోకి వెళ్ళింది.దీనికి 14 లక్షల రూపాయలు మంజూరైన ఎండోమెంట్ నుంచి ఎలాంటి పనులు చేపట్టబడలేదు. ఈ మధ్యనే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషి మేరకు ఆలయం వరకు మంచి గ్రావెల్ రోడ్డు వేయబడింది. కుమారి నుంచి రెండు కిలోమీటర్లు ఆలయం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయిస్తే నిరంతరాయంగా ప్రతి సోమవారం వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తాదుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఆలయం ఎండోమెంట్ వారు శిఖరం నిర్మాణం తో పాటు అభివృద్ధి చేస్తే బాగుంటుందని భక్తుల అభిప్రాయం మహాశివరాత్రి పండుగ రోజు ఈ ఆలయాన్ని పరిసర గ్రామస్తులు దర్శించి తన మొక్కులు తీర్చుకొని శివరాత్రి ఉపవాస వితరణ చేస్తారు.ఈ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని భక్తులు అంటున్నారు.

# సర్వం శివమయం

- ఘనంగా శివరాత్రి ఉత్సవాలు
- ఘనంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం



**నిర్మల్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివునికి అభిషేకం చేసి పూజలు చేయడం జరిగింది. అసలు శివరాత్రి అంటే ఏమిటి మహా శివరాత్రి చాంద్రమాన నెల లెక్కింపు ప్రకారం మాఘమాసం కృష్ణ పక్ష చతుర్దశి రోజున వస్తుంది. హిందువుల పండుగలలో మహాశివరాత్రి ప్రశస్తమైనది. ప్రతీ ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉంది. చాంద్రమాన నెల లెక్క ప్రకారం, గ్రెగోరియన్ క్యాలెండర్లో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో వస్తుంది. హిందువుల క్యాలెండర్ నెలలో మాఘ మాసం కృష్ణ పక్ష చతుర్దశి సంవత్సరంలో పన్నెండు శివరాత్రులలో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదిగా భావింపబడుతుంది. ఇందులో భాగంగా శివాలయంలో శ్రీ పార్వతీ రాజరాజేశ్వర కళ్యాణం కమనీయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ చైర్మన్, గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కోశాధికారి, కార్యదర్శి, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## నేడు మున్సిపల్ కార్యాల యం పరిసర ప్రాంతాలలో 163 బిఎన్ఎస్ఎస్ అమలు



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 15:** ఆదిలాబాద్ పట్టణ మున్సి పాలిటీ కార్యాలయంలో నేడు జరగనున్న మున్సిపల్ చైర్మ న్, వైస్ చైర్మన్ ఎన్నికల నేప థ్యంలో పూర్తి స్థాయి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్ర క్రియ ప్రశాంతంగా, చట్టబద్ధం గా జరిగేందుకు మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతా ల్లో 163 బిఎన్ఎస్ఎస్ అమ లు చేయ బడుతుందని ఆయ న వెల్లడించారు.పట్టణంలో ఎన్నికల నియమావళి అమ లులో ఉన్న సందర్భంగా, ఎ న్నికల ప్రక్రియలో ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చో టుచేసుకోకుండా కట్టుదిట్టమై న భద్రతా చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీ లు నిర్వహించరాదని, టపాకా యలు పేల్చరాదని, డీజేలు ఏ ర్పాటు చేయరాదని తెలిపా రు. వినాయక్ చౌక్, మున్సిపా లిటీ కార్యాలయం పరిసర ప్రాంతాలు, సత్నాల బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్ ప్రాంతాల్లో ప్రజ లు ముగ్గురి కంటే ఎక్కువగా గుమిగూడి ఉండరాదని తెలి పారు. ఎన్నికల సమయంలో రహదారులపై ట్రాఫిక్ అంతరా యం కలిగించే విధంగా ప్రవ ర్తించరాదని సూచించారు. ప్ర జలు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు,వారి అనుచరులు పోలీసులకు సహకరించి ఎన్ని కలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని డీఎస్పీ జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వినాయక చౌక్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు ఎ న్నికలు జరిగే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్న ట్లు పట్టణ ప్రజలు సహకరిం చాలని తెలిపారు.

## గడ్డి మందు తాగి విద్యార్థి ఆత్మహత్య



**సారంగాపూర్, ఫిబ్రవరి 15,ప్రజా జ్యోతి :** అడెల్లి తండాకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఆడే రితేష్ (16) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మృతుడు రితేష్ ఇంటి వద్ద ఉన్న వాళ్ళ తాత కారును నడపడానికి తీయగా తాత, నానమ్మ వద్దని మందలించడంతో మనస్తాపానికి గురై ఇంటిలోనే గడ్డి మందు సేవించాడు. కుటుం బీకులు వెంటనే నిర్మల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం ఆదివారం నిజామాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతిని తండ్రి జాదవ్ కేశవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## యాదగిరి నరసన్న సన్నిధిలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కుటుంబం ప్రత్యేక పూజలు



**ఖానాపూర్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** శివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జుపటేల్ శ్రీమతి ద్రుపద కుమారులు తనీష్ పటేల్ నితీష్ పటేల్ లతో యాదగిరిగుట్ట శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం ఉదయం దర్శించుకున్నారు ఈ మేరకు ఆలయ వేద పండితులు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గంలో శాంతి సౌభాగ్యాలు కలగాలని భగవంతుని మనసారా కోరుకున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కుటుంబంతో పాటు అంతరంగిక సిబ్బంది గన్మెన్లను సైతం ఆలయ ప్రాంగణంలోకి తీసుకెళ్లితన కుటుంబంతో సహా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం గమనార్హం

## నాగభూషణ విద్యాలయంలో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి

**బాసర, ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి):** బాసరలోని నాగభూషణ విద్యాలయంలో సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 287 జయంతిని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాబురావు జాదికోటే సద్గురు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు, అహింసావాది సేవాలాల్ మహారాజ్ జీవితం భావితరాలకు ఆదర్శమని అన్నారు. యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని, చెడు మార్గాల వైపు వెళ్లకుండా భక్తి మార్గాల వైపు నడవాలని సూచించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కౌన్ బనేగా అదిలాబాద్ బల్ది యాబాస్..?

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి):** ఆముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బిజెపికి మద్దతునిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో త మకు టికెట్లు ఇస్తామని చివరి వరకు నమ్మించి మోసం చేసి న పలువురు రెబెల్స్ తమ సత్తా చాటేందుకు స్వతంత్ర అ భ్యర్థులుగా రంగంలోకి దిగి విజయం సాధించారు. అయితే ఆ పార్టీపై గుర్రుగా ఉన్న స్వ తంత్రులు బిజెపికి మద్దతు ఇ చ్చే అవకాశాలు మెండుగా క నిపిస్తున్నాయి. అదిలాబాద్ బల్దియా కుర్చీపై కూర్చోవ దానికి కనీసం 25 వార్డుల్లో గె లుపొంది ఉండాలి. స్పష్టమైన మెజారిటీ లేకపోవడం వల్ల స్వ తంత్రుల కోసం బిజెపిగా లంవేసింది. అయినప్పటికీ ముగ్గురు స్వతంత్రులు బిజెపి గాలంక చిక్కినట్లు తెలుస్తోం ది. బిజెపికి మద్దతు ఇచ్చేందు కు ముగ్గురు స్వతంత్రులు రా వడంతో ఇక బల్దియా గడ్డపై జెండా ఎగురవేసేందుకు సిద్ధ మైంది. అయితే చైర్మన్ గిరి కో సం ఆ పార్టీలో ఏర్పడినట్లు తె లుస్తోంది.అదిలాబాద్ చైర్మన్ గిరి ఈసారి మహిళా జనరల్ కు కేటాయించారు. బిజెపి లో దాదాపు 14 మంది మహిళ లు ఈ సారి గెలుపొందారు. అందులో అందరూ సీనియర్లు కావడం వల్ల ఎవరికి ఇవ్వా లో పార్టీకి అంతుపట్టలేక పో తుంది. గత కొంతకాలం నుం చి అనేక సేవా కార్యక్రమాల్లో ఉన్న నిషిధ ఆదిత్య ఖండేష్ర్ వైపు పార్టీ మొగ్గు చూపుతు న్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీలో ఈమె కన్నా అనేక మంది సీనియర్లు ఉన్నారు. ఇప్పటికి రెండు, మూడు మా ర్లకు పైగా కౌన్సిలర్లుగా విజ యం సాధించిన వారు కూడా ఉన్నారు. అదిలాబాద్ చైర్మన్ కోసం బిజెపి లో తీవ్ర పోటీ నె లకొంది. శిబిరంలో ఉన్న వార్డు సభ్యులందరూ అక్కడే నిర్ణ యించుకొని నేరుగా మున్సి ప ల్ కార్యాల యానికి వచ్చి చైర్మన్ ను ఎన్నుకునే అవకా శాలు కనిపిస్తున్నాయి ఎన్ని కల ఫలితాలు వెలువడక ముందే బిజెపి అభ్యర్థులంద రూ ప్రత్యేక క్యాంపుకు తరలి వెళ్లారు. అయితే గెలుపొందని వారు బయటకు రాగా గెలు పొందిన వారు క్యాం పులోనే ఉండిపోయారు. అక్కడే ప్ర త్యేక సమావేశం ఏర్పాటు చే సుకొని చైర్మన్ ను ఎన్నుకున్న ట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పా యల శంకర్ నేతృత్వంలో చై ర్మన్ ను ఎన్నుకునే అవకాశా లు కనిపిస్తున్నాయి. అదిలా బాద్ లో ఎక్స్ అఫీషియో ఓ ట్లు కూడా రెండు ఉన్నాయి. ఒకటి ఎమ్మెల్యే కాగా మరొక టి ఎంపీ కూడా ఓటు వేసే అ వకాశాలు ఉన్నాయి. స్వతం త్రుల్లో ఏ ఒక్కరూ లేదా ఇద్ద రు తప్పుకున్నా ఎంపీ, ఎమ్మె ల్యేల మద్దతుతో చైర్మన్ సీటు దక్కే అవకాశాలు మెం డుగా ఉన్నాయి. అదిలాబాదులో సంపూర్ణ మెజారిటీ దక్కినట్ల యితే పార్లమెంటు సభ్యులు మరో చోట ఓటు వేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోం ది. ఆదిలాబాద్ లో ఈ ఒక్క సభ్యుడు మిస్సయిన తమకు చైర్మన్ సీటు ప్రశ్నార్ధకమే అని భావించి ఎంపి కూడా చివరి క్షణంలో ఇక్కడే ఓటు వేసేం దు కు మొగ్గ చూపుతున్నట్లు తె లుస్తోంది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మద్దతు ఇవ్వడం తో బిజెపి కి స్పష్టమైన మెజా ర్టీ చేకూరినా ఇంకా అనుమా నాలకు తెరలేపుతోంది. మొ త్తం 21 స్థానాల్లో గెలుపొందిన బిజెపి సభ్యులు మరో ముగ్గు రు ని స్వతంత్ర అభ్యర్థులను కలిపి సంఖ్య 24 కు చేరింది అయితే ఎక్స్ అఫీషియో స భ్యులైన ఎంపీ, ఎమ్మెల్యే తన ఓటును ఆదిలాబాద్ లోనే విని యోగించుకునే విధంగా ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలు స్తోంది. ఆదిలాబాద్ లో సంపూర్ణ మెజారిటీ లభించి నట్లైతే అదిలాబాద్ పార్ల మెం ట్ సభ్యులు బైంసా లేదా ఖా నాపూర్ లో తమ ఓటు హ క్కును వినియో గించుకోనున్న ట్లు తెలుస్తోంది.

**అదిలాబాద్ పై కాంగ్రెస్ కన్ను**

అదిలాబాద్ బల్దియాను కైవ సం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్, ఎంఐఎం, పార్టీ లతోపాటు స్వ తంత్రుల మద్దతు కూడ గట్టి బల్దియా పై జెండా ఎగురవే యలనే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ము ఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశా ల మేరకు ఆదిలాబాద్ బల్ది యాను చేజిక్కించుకునేందుకు ఇక్కడి పెద్దలు తీవ్ర ప్రయత్నా లు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ పెద్దలు కొం దరు రంగంలోకి దిగి ఆ దిశగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నా రు. స్వతంత్రులను బుజ్జగిస్తు న్నట్లు సమాచారం. టికెట్లు ద క్కని రెబెల్స్ స్వతంత్రులుగా విజయం సాధించడంతో ఆ పార్టీపై గుర్రుగా ఉన్నప్పటికీ శాంతింప చేసినట్లు తెలుస్తోం ది. చైర్మన్ గిరి ఇస్తామని ఆశ చూపి స్వతంత్ర అభ్యర్థిని బిజె పి క్యాంపు నుంచి లాగి నట్లు తెలుస్తోంది. అదిలాబాదులో మొత్తం 49 స్థానాలకు గానూ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 స్థా నాల్లో మాత్రమే విజయం సా ధించింది. అయినప్పటికీ మా పార్టీకి ఎలాంటి మెజారిటీ లే కున్నా ఆపార్టీ పెద్దలు చక్రం తిప్పుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ6, ఎంఐఎం పార్టీ6 స్థానాల్లో గెలు పొందగా స్వ తంత్రులు 5 స్థానాల్లో విజ యం సాధించారు. కాంగ్రెస్ పా ర్టీ బల్దియా సీటు దక్కించుకు నేందుకు మరో 14 స్థానాలు అవసరం ఉంటుంది. అయితే బిఆర్ ఎస్, ఎంఐఎం, పార్టీల తో పాటు మొత్తం స్వతంత్రు లు కూడా మద్దతు ఇచ్చినట్ల యితే కాంగ్రెస్ పార్టీ సునాయా సంగా ఆ సీటును కైవసం చే సుకునే అవకాశాలు మెండు గా ఉన్నాయి కానీ కొందరు స్వ తంత్రు లు ఇప్పటికే బీజేపీ శి బిరంలో చేరిపోయినట్లు తెలు స్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి రెబెల్ గా విజయం సా ధించిన ఒకరిని మళ్లీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి ఎర చూపి తమ వైపు తిప్పుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అదిలాబాద్ బల్దియా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం కష్టమైనప్పటికీ ఆ పార్టీ తీవ్ర ప్రయత్నాలు మాత్రం చేస్తోంది.

## స్వతంత్ర అభ్యర్థుల ఇంటి వ ద్ద భారీ పోలీసు బందోబస్తు

**అదిలాబాద్ చైర్మన్ గిరి కోసం స్వతంత్రులు కీలకంగా మార డంతో ఆ స్వతంత్ర అభ్యర్థుల ఇళ్ల వద్ద భారీ పోలీసు బందో బస్తు ను ఏర్పాటు చేశారు. స్వతంత్ర అ భ్యర్థుల ఇంటిపై దాడులు జరిగే అవకాశాలు ఉన్నట్లు ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం అందుకు న్న పోలీసు పెద్దలు వారి ఇళ్ల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏది ఏమై నప్పటికీ అదిలాబాద్ బల్ది యా చైర్మన్ గిరి పెద్ద ఎత్తున ఉత్కంఠను రేపుతోంది.**



## నేడు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి రద్దు ప్రజలు గమనించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఖానాపూర్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం జిల్లా ప్రజల సౌకర్యార్థం పలు సమస్యల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అయితే నేడు సోమవారం జరగనున్న ప్రజావాణినిరద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు నేడు సోమవారం నిర్మల్ జిల్లాలోని నిర్మల్,ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీల పాలకవర్గం చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రమాణ స్వీకారం ఉన్నందున రద్దు చేశామని వివరించారు ఈ మేరకు జిల్లాలోని అన్ని మండలాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమ దరఖాస్తులుంటే వచ్చే వారంలో జరిగే ప్రజావాణిని వినియోగించుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు

## కాలువలో పడి బాలుడి మృతి



**బోథ్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కరత్వాడ ప్రాజెక్టు వద్ద గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ సమీపంలోని కాలువలో షేక్ ఇమ్రాన్ అనే బాలుడు ప్రమాదవశత్తు జారిపడి మృతి చెందినట్లుగా ఎస్సై వి. పురుషోత్తం పేర్కొన్న రు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ కరత్వాడ గ్రామానికి చెందిన షేక్ ఇమ్రాన్ వయసు 12 సంవత్సరాలు బాలుడు తన తోటి స్నేహితులతో కలిసి ప్రాజెక్టు సమీపంలో క్రికెట్ ఆడడానికి వెళ్లినట్లుగా తెలిపారు. ఆడుతున్న క్రమంలో బంతి కాలువలో పడగా దానిని తీసుకురావడానికి వెళ్లిన బాలుడు ప్రమాదవశత్తు జారీ కాలువలో పడి మరణించినట్లుగా పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం ఎస్సై వి. పురుషోత్తం మాట్లాడుతూ చెరువులు కుంటలు, నీటి కాలువల కు పిల్లలు దూరంగా ఉండాలని, తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తూ కనిపెట్టుకొని జాగ్రత్తలను సూచించాలని తెలిపారు. ఏదేమైనా నీటి జలపాతాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆడుకుంటూ అనంత లోకాలకు వెళ్లడంతో కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు. ఈ సంఘటనను చూసిన ప్రతి ఒక్కరూ బాధపడుతూ విలపించారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



**సారంగాపూర్, ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని శివాలయం తోపాటు ఆడెల్లి, ధని గోపాల్ పెట్,ఆలూరు, రాజరాజేశ్వర ఆలయం వంజర్ లోని సంగమేశ్వర ఆలయం యాకర్ పల్లి లోని బసవేశ్వర్ ఆలయం, చించోలి(బి) దుబ్బరాజేశ్వర్ ఆలయం బీరవెల్లి,మార్కండేయ ఆలయాల్లో ఆలయంలో ఆదివారం ఉదయం నుండే భక్తులు పాలాభిషేకం, బిల్వపత్రలు సమర్పించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో వేద పండితుల మంత్రాత్సవాల మధ్య శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**బాసర,ఫిబ్రవరి15(ప్రజా జ్యోతి):** బాసర శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బాసర మండలం లోని అన్ని శివాలయాలు ఆదివారం భక్తులతో కిటకిలాడయి. ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్య లో శివ దర్శనం కొరకు ఆలయాల వద్ద బారులు తీరి స్వామివారిని దర్శించుకుని ఏక బిళ్వార్చన పంచామృతా అభిషేకలు మహా హారతి పూజలు భక్తులు పెద్ద ఎత్తున చేశారు అనంతరం వేలాది భక్తుల సమక్షంలో శివ పార్వత్తుల కల్యాణ మహా ఘట్టాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు శివరాత్రి పర్వదినం కావడంతో రాత్రంతా మెలకువ ఉండి జాగారలు భజనలు చెయ్యడానికి భక్తులు సిద్ధం అయ్యారు



## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి

**నేరడిగొండ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని బంజారా తండాలలో బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల వ్యాప్తంగా తండాలు సేవా నామస్మరణతో మార్మోగగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహారాజ్‌కు నివాళులు అర్పించారు. ముఖ్యంగా బొరిగాం గ్రామంలోని సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద ఉదయం నుంచే ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో శోభాయమానంగా అలంకరించారు. సేవాధ్వజాలను ఆవిష్కరించి, మహారాజ్ చిత్రపటానికి పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ ఎత్తున 'భోగ్ బండార్' కార్యక్రమం నిర్వహించి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గిరిజన సాంప్రదాయాలకు అనుగుణంగా జరిగిన ఈ వేడుకల్లో మహిళలు, యువత, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గిరిజన పెద్దలు మాట్లాడుతూ, 1739 ఫిబ్రవరి 15న జన్మించిన సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను తొలగించేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. సమాజంలో మద్యపానం, మాంసాహారం వంటి దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండాలని, ప్రకృతిని ప్రేమిస్తూ అహింసా మార్గంలో నడవాలని ఆయన బోధించారని తెలిపారు. ఆయన బోధనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని



పురస్కరించుకుని ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించడం పట్ల గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. తండాలలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటంతో ఊరేగింపులు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ లంబాడీ వేషధారణలో నృత్యాలు చేస్తూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మండలంలోని వివిధ తండాల నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు మరియు భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొత్తంగా మండల వ్యాప్తంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతి యుతంగా నిర్వహించబడ్డాయి.

## అడవి పంది దాడిలో గాయపడ్డ మహిళ

**నేరడిగొండ ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో ఆదివారం రోజున స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాయంకాలం 3 గంటల సమయంలో మలమూత్ర విసర్జన కోసం



ఊరు పక్కనే ఉన్న పొదల వైపు వెళుతూ ఉండగా ఈ సంఘటన చోటుచేసుకుంది, పోల్కం లక్ష్మి (60) మలమూత్రాలకు వెళుతుండగా అడవి పందులు దాడి చేయగా మేకలు కాస్తున్న కాపరి దగ్గరకు వెళ్లి చూసి పోల్కం లక్ష్మి కొడుకు పోల్కం నవీన్ కి కాల్ చేసి తెలపడంతో ఆమె కుమారుడు సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి ఆదిలాబాద్ కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు కుమారుడు పోల్కం నవీన్ తెలిపారు, ఈ సందర్భంగా అధికారులు గమనించి ఆదుకోవాలని అన్నారు.

## అదిలాబాద్ బల్దియా చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యుల

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మ న్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిల ర్ల ప్రమాణ స్వీకార మహోత్స వానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సోమవారం జరు గనున్న ప్రమాణ స్వీకార కార్య క్రమం నేపథ్యంలో జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ఆదివారం సా యంత్రం మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాట్లను పరిశీలిం చారు. వేదిక, సీటింగ్ ఏర్పా టు, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార స్థలాలను తనిఖీ చేసి అధికా రులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం గౌరవప్రదంగా జరిగేలా ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతపై ప్ర త్యేక దృష్టి సారించి పోలీసు శాఖతో సమన్వయం చేసుకో వాలని సూచించారు. ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు మున్సిప ల్ అధికారులు కలెక్టర్‌కు వివ రించారు.



## బాబాపూర్ శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన బాబాపూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి పురాతన శివాలయానికి ఆదివారం రోజున శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయానికి పోటెత్తారు. నాయకులు అభిషేకాలను ప్రత్యేక పూజలను నిర్వహించి అర్చకుల వేద మంత్రాల మధ్య శివలింగానికి పాలు, నీరు సమర్పించి పూజలను చేశారు. వారం రోజులకు ముందు శివపార్వతులకు కల్యాణాన్ని నిర్వహించారు. జాతర ఉత్సవాలను, రథోత్సవాలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తుల సౌకర్యార్థం కోసం అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు అన్ని వసతులను ఏర్పాటు చేశారు.

## శివ నామస్మరణ తో మారుమోగిన బాసర

**బాసర ,ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి):** బాసర పుణ్య క్షేత్రం శివరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నయి శివరాత్రి పర్వదినం కావడంతో ఆలయాలు శివ నామస్మరణ తో మారుమోగింది తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడింది గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి సురేశ్వర ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని పూజలను నిర్వహించారు శివరాత్రి పర్వదినం కావడంతో ఆలయ అధికారులు వేదపండితులు రుద్రాభిషేకం బిల్వార్చన నిషి పూజ మహా హారతి పూజలు నిర్వహించారు ఉపా ఆలయాలలో పూజలను నిర్వహించారు భక్తులు అమ్మవారిని దర్శించి తమ చిన్నారులకు అక్షరస్వీకార పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు శివరాత్రి పర్వదినం కావడంతో ఈఓ అంజనా దేవి ఆధ్వర్యం లో ఏఈఓ గంగాశ్రీనివాస్ సిబంధితో భక్తులకు పండ్ల రసాలు మంచి నీరు అందించారు





# నేడు మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

**చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక సజావుగా జరిగేనా?**



**ఖానాపూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు గెలిచిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం తో పాటు చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక ఆయా పార్టీల బలాబలాల మధ్య ఎన్నిక కాబడినది అయితే నిర్మల్ జిల్లాలోని నిర్మల్ కాంగ్రెస్ ఖరారు కాగా బైంసా ఏదో ఒక రకంగా సెట్టై పాలకవర్గాలు ఏర్పడనున్నట్లు తెలుస్తోంది కానీ జిల్లాలోని మరో మున్సిపాలిటీ ఖానాపూర్ లో ఎలా జరగనుందో పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు 12 స్థానాలు గల ఈ పట్టణంలో తలా నాలుగు స్థానాలను అధికార కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్,ల ఖాతాల్లో వేసుకొని క్యాంపులకు తరలివెళ్లి నేడే సమయానికి రానున్నట్లు తెలిసింది గడచిన రోజుల్లో క్యాంపుల్లో ఉన్న కౌన్సిలర్లు బయటకు రాకుండా ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకున్న వారి వారి సన్నిహితుల బంధువుల రక్తసంబంధీకుల సంప్రదింపులతో చైర్మన్ వైస్ చేర్మెన్ ల ఎంపిక పూర్తయిందని పుకార్లు ఖానాపూర్ లో బాటంగా చెలరెగాయి నేడు సోమవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇటు మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పోలీస్ సుల భారీ బందోబస్తు మద్య కౌన్సిలర్లు ఎక్స్ఆఫీసియో మెంబర్లు తప్ప వేరే వాళ్లను మున్సిపల్ కార్యాలయంలోనికి రానిచ్చే పరిస్థితుల్లో లేరు ఈ మేరకు పాత్రికేయులకు(విలేకరులు) సైతం అక్రిడేషన్ ప్రభుత్వ గుర్తింపు కాడ్లు ఉంటేనే పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి చైర్మన్ వైస్ చేర్మెన్ ల ఎంపికలకు అనుమతిస్తామని స్థానిక పోలీసులు ఆదేశాలుతొపాటు జిల్లా వ్యాప్తంగా జారీ చేశారు దీంతో కౌన్సిలర్లు కచ్చితంగా వచ్చి ప్రమాణస్వీకారం చేయాల్సిన పరిస్థితి అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి దీంతో చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక సజావుగా జరిగేనా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ బిజెపి టిఆర్ఎస్ సమన్వయం కుదిరి నట్లయితే మొదటి ప్రాధాన్యంలో చైర్మన్ పోస్టు తమకే ఇవ్వాలని కేంద్రంలో ప్రభుత్వం తమదే ఉందని బిజెపి నాయకులు అన్నట్లు తెలిసింది ఇలా కుదిరితే కౌన్సిలర్ అంకం మౌనిక మహేందర్, గుమ్ముల ఆనంద్ కుమార్ అశోక్లలో ఒకరి చైర్మన్ ఇవ్వగా టిఆర్ఎస్ పార్టీ గెలిచిన సీనియర్ నాయకులు కౌన్సిలర్ తాళ్లపల్లి రాజ గంగన్న వైస్ చైర్మన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి మొదట ఛాయస్ బి ఆర్ ఎస్ కు ఇచ్చినట్లయితే తాళ్లపల్లి రాజా గంగన్న చైర్మన్గా అంకం మౌనిక మహేందర్ బిజెపి కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా అయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది ఇక ప్రతిపక్షాల సమన్వయం పొత్తు కుదరనట్లయితే బిజెపి టీఆర్ఎస్ లో కౌన్సిలర్లు అధికార కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో తాత్కాలిక చైర్మన్ ఎంపికలో సహకరిస్తే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ అనుభవాన్ని పరిగణలోకి తీసుకున్నట్లయితే చిన్నం సత్యనారాయణ (రాజురా సత్యం) మొదటి ప్రాధాన్యత కల్పించినట్లయితే వైస్ చైర్మన్ గా స్వతంత్ర అభ్యర్థి మైనార్టీ కి చెందిన సాజిదా బేగం జమాల్ కురిషి కాంగ్రెస్లో వెంటనే ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాజీ డిసిసి అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావు సమక్షంలో చేరడం వల్ల వాళ్లకే వైస్ చైర్మన్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది లేదా ప్రస్తుతం మరో ఇద్దరు కౌన్సిలర్ సభ్యులు మద్దతు పలికినట్లయితే అందులోంచి వైస్ చైర్మన్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది ఇలా ఏ పార్టీకి చెందిన వాళ్లు చైర్మన్ వైస్ చైర్మన్ అవుతారో ఎంపిక అయ్యేవరకు సస్పెన్షన్.

# హర హర మహాదేవ.... శంభో శంకర..

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 15,( ప్రజా జ్యోతి):** హర హర మహాదేవ.... శంభో శంకర.... అంటూ శివాలయా లు శివనామస్మరణతో మా రుమ్రోగాయి. ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెల్ల వారుజాము నుంచే భక్తులు శి వాలయాల కు పరుగులు తీ శారు. మొక్కులు తీర్చుకునేం దుకు ఆలయాల్లో బారులు తీరారు. జిల్లాలో శివా లయా లన్ని శివ భక్తుల తో కిట కిట లాడాయి. ముఖ్యంగా మహి ళలు పెద్ద ఎత్తున శివాలయా లకు తరలి వెళ్లి ప్రత్యేక పూజ లు చేశారు. రెండు రోజుల పా టు జరుపు కునే ఈ శివ రాత్రి పండుగను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శివాలయా ల్లో ప్రత్యేక పూజ లు ఆచరించి మొక్కులు తీ ర్చుకున్నారు. ఆలయాలన్నీ భక్తులతో కిట కిట లాడు తూ శివనామ స్మరణతో మారు మ్రోగాయి.ఈ సందర్భంగా ప్ర త్యేక భజనలు కీర్తనలు ని ర్వ హించారు. భక్తి శ్రద్ధలతో పూ జలు నిర్వహించారు. పెద్ద ఎ త్తున ఆలయాల్లో బారులు తీ రడంతో ఆలయ కమిటీ నిర్వా హకులు ప్ర త్యేక ఏర్పాట్లు చే శారు. భక్తు లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొ దటి రోజు ఆదివారం నాడు తమ మొక్కులు తీర్చుకున్న అనంతరం ఉపావాస దీక్షలు ఆచరించారు. కొందరు భక్తులు జాగరణ సైతం జరిపారు. రా త్రి అంతా ప్రత్యేక



భజనలు, కీర్తనలు చేస్తూ గడి పారు. ఏ మాత్రం నిద్ర పోకుండా భజన లతో భక్తితో కీర్తనలతో కాలం గడిపారు.





# కుంటాల సోమన్నను దర్శించుకుంటున్న భక్తులు

**నేరడిగొండ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని కుంటాల జలపాతం సమీపంలోని సోమన్న ఆలయం, నేరడిగొండ మండల కేంద్ర శివాలయం, సవర్గం గ్రామంలోని పురాతన శివాలయాల్లో భక్తుల రద్దీ గణనీయంగా కనిపించింది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు, రుద్రపారాయణం, బిల్వార్చనలు నిర్వహించారు. పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య శివలింగానికి పవిత్ర జలాలతో అభిషేకం చేయగా, భక్తులు 'హరహర మహాదేవ్' నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయాలు పుష్పాలతో అలంకరించగా, భక్తులకు ప్రసాదం పంపిణీ సక్రమంగా నిర్వహించారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులు క్రియా శీ లక పాత్రను పోషించారు

**ప్రజల ఆదరణ ఏ మాత్రం తగ్గ లేదు**

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎ స్ అభ్యర్థులు క్రియాశీలక పా త్రను పోషించారని, ఎక్కడ కూడా బిఆర్ఎస్ పార్టీ పై ప్ర జాదారణ ఏమాత్రం తగ్గలేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామ న్న అన్నారు. ఎక్కడ కూడా బి ఆర్ఎస్ పార్టీపై ప్రజాధర తగ్గలేదన్నారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికార బలంతో బి ఆర్ ఎస్ ను ఓడించేందుకు శా యశక్తులా కృషి చేసినా బీ. ఆ ర్ ఎస్ పార్టీకి ప్రజల పట్ల విశే షమైన ఆదరణ ఉందని మా జీమంత్రి జోగురామన్న పేర్కొ న్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చే ఫలితాల ఆధారంగా బీ. ఆర్.ఎస్ అభ్యర్థులు క్రియాశీ లక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రస్తుతం మార్పు కోరుకుంటున్నారని అ యినప్పటికీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో అధికార బ లాన్ని చూపాయని పేర్కొన్నా రు. ప్రజలకు ఇచ్చిన హామీల ను నేరవేర్చేంత వరకు నిరంత ర పోరాటాలు చేపడతామని, ప్రజానికానికి అండగా నిలుస్తా మని స్పష్టం చేశారు.. బరిలో నిలిచి గెలిచినా ఓడిన ప్రతి ఒ క్కరికి అభినందనలు తెలిపా రు. ప్రజలతో ఉండడమే నిజ మైన గెలుపు అని ప్రతి ఒక్క రూ సందేశాన్ని ఇచ్చారు.

